## సాయిస్ఫూర్తి విద్యార్థికి బంగారు పతకం




2 లో..


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 10, జనవరి 2024





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం


# విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు

## కనెక్షన్ ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో)** విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కనెక్షన్లు ఇచ్చేలా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ అధికారులతో గృహజ్యోతి, మిషన్ భగీరథ, గిరివికాసం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లను విద్యుత్ కనెక్షన్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన అభయహస్తం క్రింద దరఖాస్తుల స్వీకరణ చేసినట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల్లో కొన్నింటికి విద్యుత్ సర్వీస్ మీటర్ నెంబర్ పొందుపర్చలేదని తెలిపారు.



2 లో..

## టేకులపల్లి లో ఇసుక ట్రాక్టర్ల హల్ చల్

-ఇన్నోవా కారును ఢీకొన్న ట్రాక్టర్లు

-ఇసుక ట్రాక్టర్లు అదుపులోనికి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు



2 లో..

ఖమ్మం, (సూర్య బ్యూరో) డాటా నమోదు, ఏ చిన్న పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ని దరఖాస్తులు ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేసింది, ఏమైనా సందేహాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు.



## డేటా ఎంట్రీ నమోదు లో పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

2 లో..

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం సూర్య బ్యూరో:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మంజిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## కార్మిక వర్గానికి అండగా ఉంటాం

- సింగరేణిలో కొత్త భూగర్భ బావులు తీసుకొస్తాం
- పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తాం
- జర్నలిస్టుల ఇంటి కల నెరవేరుస్తాం
- ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు

-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



2 లో..

## డేటా ఎంట్రీ నమోదు లో పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలి

ఫిజికల్ దరఖాస్తులో ఉన్న వివరాలు సరితూగాలన్నారు. డాటా ఎంట్రీ నివేదిక ను ప్రత్యేక అధికారులు ర్యాడంగా సూపర్ చెక్ చేయాలని, డాటా ఎంట్రీపై పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. పరిశీలనలో దరఖాస్తులను డాటా ఎంట్రీ ఆపరేటర్లు సూచించిన ప్రదేశంలో మాత్రమే నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ ఎంపిడివో రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

## కార్మికులకు ఒక నెల జీతం

### - ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయికి దన్యవాదాలు తెలిపిన కార్మికులు



**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**

రెక్కాడితే కాని డొక్కాడని కార్మికుల గత నాలుగు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతూ,సోమవారం ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిని ఆశ్రయించటం స్పందించిన ఎం.ఎల్.ఏ కార్మికుల పక్షాన నిలబడి జే.వి.ఆర్ ఓసి పి.ఓని,జి.కే.ఆర్ సంస్థ యాజమాన్యంతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవాలని లేని పక్షంలో ఇబ్బందులు పడతారని తెలిపిన విషయం పాఠకులకు విధితమే,తక్షణమే స్పందించిన జి.కే.ఆర్ యాజమాన్యం మంగళవారం ఓబి కార్మికుల ఖాతాల్లోకి ఒక నెల జీతాన్ని జమ చేశారు.తమ సమస్యలను విన్న మట్టా దంపతులు తమ పక్షాన నిలబడి తమకు అండగా నిలిచినందుకు కార్మికులు దన్యవాదాలు తెలిపారు.

## గుడుంబా స్థావరాల పై ఎక్సైజ్ శాఖ దాడులు



**కల్లూరు జనవరి9(సూర్య న్యూస్)**

సత్తుపల్లి అబ్కారీ సి ఐ ఆదేశాల మేరకు అబ్కారీ ఎస్సై యం. వెంకటేష్ మండల పరిధిలో బత్తులపల్లి,కొత్త బొడిమల్లి ,వాచ్యానాయక్ తండా, హనుమ తండా గ్రామాలలో రైడ్స్ నిర్వహించగా కొత్తబొడిమల్లి గ్రామంలో గుడుంబా తయారు చేస్తున్న అజ్మీరా కిషోర్ పై కేసు నమోదు చేశారు. గుడుంబా తయారు చేస్తున్న వారి పై కేసులు నమోదు చేసి తహసీల్దార్ ముందు ప్రవేశ పెట్టి ,బైండ్ ఓవర్ చేస్తామని ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ దాడుల్లో అబ్కారీ సిబ్బంది భాస్కర్, ప్రేమ్, విజయ్ తరితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులకైనా నైపుణ్యం ముఖ్యం

### –జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్




లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్ ) – విద్యకు నైపుణ్యం ఉంటే కొలువుల ప్రపంచంలో విజయం సాదించడం ఖాయమని జిల్లా సహాయ కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్ తెలిపారు. మంగళవారం యస్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెంలో



జిల్లాలో నమోదై ఉన్న కార్మికుల పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్కు షాపుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సహాయ కార్మిక అధికారి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఎంతటి విద్యావంతులకైనా నైపుణ్యం ముఖ్యమని చెప్పారు .తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధికి నైపుణ్యాభివృద్ధికి వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ సంయుక్తంగా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారని, 46 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ, స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుందని చెప్పారు. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్ , తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి సంయుక్తంగా ఆ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ హావిన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సంస్థ ఉచితంగా అందిస్తున్న విద్యా కోర్సులను వినియోగించుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో కోఆర్డినేటర్ యు నాగేశ్వరావు, ప్రాజెక్టు లీడ్స్ సాదిక్, జి సూరిబాబు పాల్గొని 210 మంది విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## ట్రాఫిక్ నిబంధన లు వాహనదారులు పాటించాలి

### – ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలి
### –ట్రాక్ట ర్ల డ్రైవర్లకు రేడియం స్టిక్కర్ల పై అవగాహన సదస్సు...
### –భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పరితోష్ పంకజ్ .....

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)– భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్లకు రేడియం స్టిక్కర్లు వినియోగం, ఉపయోగాల కు సంబంధించి అవగాహణ సదస్సును పోలీసులు మంగళవారం బ్రిడ్జి సెంటర్ లో ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 25 ట్రాక్టర్లను పట్టుకొని వాటికి రేడియం స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించే క్రమంలో భారీ వాహనాల్లో తక్కువ దృశ్యమానత, ప్రతిబింబించే రేడియం స్టిక్కర్లు లేకపోవడం తరచుగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమా ఉందని, రానున్న 15 రోజుల వరకు ఇందుకు సంబంధించిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలకు రేడియం స్టిక్కర్లు లేని వాహనదారులు స్థానిక ఆర్టీవో కార్యాలయం నుంచి వాటిని పొందాలని ఏఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో వస్తువులను, జామాయిల్ కర్ర లోడ్ లను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఏ ఎస్ పి వాహనదారులను హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కవాహనదారుడు పాటించాలని, హెల్మెట్ ధరించి తమ ప్రాణాలకు కాపాడుకొని తమ కుటుంబంతో సంతోషంగా జీవించాలని ఆయన కోరారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండ నిర్లక్ష్యముగా బాధ్యత రైతముగా ఉండడంతోనే ఇటీవల మరణాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలిపారు. పోలీసులు జరిమానా విధిస్తారని నాసిరకం హెల్మెట్లు వాడవద్దని, ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్లు మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. వాహనదారులురాత్రి సమయంలోతమ పనుల మీద తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ పీవీఎన్ రావు, ట్రాఫిక్, టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

పర్యటనలో భాగంగా ఉదయం పది గంటలకు ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ అభినందన వేడుకలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం మల్లెమడుగు, ఎదులాపురం, కొండాపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## సాయిస్ఫూర్తి విద్యార్థికి బంగారు పతకం

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిదిలోని గంగారంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళశాల విద్యార్ది నరిశెట్టి. సాయికుమార్ చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు బంగారు పతకం సాదించారు.ఈ నెల 5న హైదరాబాద్ లో జరిగిన జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో వైస్ ఛాన్సలర్ నర్సింహారెడ్డి చైర్మన్ సోమనాథ్ లు విద్యార్ధికి బంగారు పతకం అందజేశారు.విద్యార్ధిని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా.చెన్నుపాటి.విజయకుమార్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డా.వూటుకూరి.శేషారత్నకుమారి, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కోటగిరి.వెంకటజవహర్ తదితరులు అభినందించారు.

## విద్యుత్ కనెక్షన్లు లేని గృహాలకు కనెక్షన్ ఇచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలి

సర్వీస్ కనెక్షన్ పొందుపర్చక పోవడానికి కారణాలు విశ్లేషించాలన్నారు. ఒకే ఇంటిపై రెండు కనెక్షన్లు ఉన్నవా, విద్యుత్ కనెక్షన్ తీసుకోలేదా, కనెక్షన్ తీసుకొని ఏ కారణం చేతనైన మీటర్ రద్దు అయిందా కారణాలు తెలుసుకోవాలన్నారు. బ్లాంక్ దరఖాస్తులపై సదరు దరఖాస్తుదారులతో మాట్లాడి తగుచర్యలు తీసుకోవాలన్నారు. బిల్ స్టాప్ కనెక్షన్ల విషయమై, వినియోగదారులతో సెటిల్ చేసుకొని, క్రొత్త మీటర్ కు దరఖాస్తు చేయించాలన్నారు. ఇంటి నెంబర్ ఉండి, ఇల్లు పేరు తండ్రి, కుటుంబీకుల పేరుతో ఉన్న కారణంగా మీటర్లు ఇవ్వనిచోట, వెంటనే మీటర్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ క్రింద సత్తుపల్లి పట్టణ ప్రాంతానికి తొగుట నుండి నీటి సరఫరా ఉండగా, రామచంద్రపురం, గందుగులపల్లి ల వద్ద సంప్ లు ఉండగా, విద్యుత్ సమస్యల కారణంగా త్రాగునీటి సరఫరాపై ఇబ్బందులు ఉన్నాయన్నారు. చింతకాని, చిన్నమండవ, జాలిముడి, జమలాపురం సీపీడబ్ల్యూ పథకాలను పునరుద్ధరణకు విద్యుత్ చార్జీల ఏరియర్స్ పై తగుచర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, మిషన్ భగీరథ అధికారులు జాయింట్ తనిఖీలు చేసి, సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరివికాసం క్రింద జిల్లాలో 271 యూనిట్లకు విద్యుత్ కనెక్షన్ల కొరకు ఫీ చెల్లించగా, 261 కనెక్షన్లు ఇచ్చినట్లు, మిగతా కనెక్షన్లు వెంటనే ఇవ్వాలన్నారు. జిల్లాలో 67 పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు లేనట్లు, అట్టి పాఠశాలలు సందర్శించి,త్వరితగతిన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. జిల్లాలో 958 అంగన్వాడీ కేంద్రాలకు స్వంత భవనాలు ఉండగా, 236 కేంద్రాలకు విద్యుత్ మీటర్లు ఉన్నట్లు, మిగతా కేంద్రాలకు వారం రోజులలోపు విద్యుత్ మీటర్లు అమర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 500 పాఠశాలలకు సోలార్ ప్యానెళ్ళు ఉన్నట్లు, వాటిని ర్యాన్డంగా పరిశీలించి, పనిచేయుచున్నావా, నెట్ మీటర్ బిల్లింగ్ అవుతుందా నివేదిక సమర్పించాలన్నారు. హై బిల్లింగ్, అబ్ నార్మల్ బిల్లింగ్ లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలో క్రొత్తగా 56 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం చేస్తున్నట్లు, ఇప్పటికి 14 చోట్ల విద్యుత్ మీటర్ల కొరకు అప్లై చేయగా, 11 చోట్ల మంజూరయినట్లు, మిగతా చోట్ల ఆరోగ్య శాఖవారికి అవగాహన కల్పించి, త్వరితగతిన విద్యుత్ మీటర్లు అమర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ కె. రమేష్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, విద్యుత్ శాఖ డిఇ లు బాబురావు, రామారావు, కృష్ణ, నాగేశ్వరరావు, రాములు, ఎస్ఏఓ శ్రీధర్, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 25 లోపు సి.ఎం.ఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

## -సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ఈ నెల 25 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో, రైస్ మిల్లర్లు, అధికారులతో ఖరీఫ్ 2022-23 సీజన్ కు సంబంధించి సిఎంఆర్ రైస్ డెలివరీ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైస్ మిల్లర్లు ఎఫ్.సి.ఐ కి 182790 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు 171754.900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ అందించగా, ఇంకనూ 11035.122 మెట్రిక్ టన్నులు అందజేయాల్సి ఉందన్నారు. బాకీ ఉన్న బియ్యాన్ని జనవరి 25 గడువు లోగా ఎఫ్.సి.ఐ. కి డెలివరీ చేయాలని ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీ అప్పగించే విషయంలో రైస్ మిల్లర్ల వారిగా, ఎంత కేటాయింపు, ఇప్పటికి అందజేసింది, ఇంకనూ అందజేయాల్సిన దానిపై సమీక్షించారు. రోజూవారి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ మేరకు కార్యాచరణ చేయాలన్నారు. ఎఫ్సిఐ కి మనమే సిఎంఆర్ కోటా తీసుకొని, అట్టి లక్ష్యాన్ని సాధించక పోతే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. లక్ష్యం చేరుకోకపోతే, వచ్చే సంవత్సర కేటాయింపు తగ్గుతుందన్నారు. సిఎంఆర్ రైస్ అందజేతకు ఇక గడువు పొడిగింపు ఉండబోదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంత త్వరగా సిఎంఆర్ రైస్ అందజేస్తే అంత మంచిదని ఆయన అన్నారు. సీఎంఆర్ రైస్ డెలివరీ పై లక్ష్యాన్ని చేరుకోని మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, ఎఫ్సిఐ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి విద్యుత్ ఉద్యోగుల వాలీబాల్ పోటీల్లో ఖమ్మం జట్టు ముందంజ



**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

ప్రతీ సంవత్సరం విద్యుత్ ఉద్యోగుల కు నిర్వహించే క్రీడా పోటీల్లో భాగంగా మహబూబూబ్ నగర్ లో మంగళ వారం జరిగిన వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు తన ప్రతిభ కనబర్చి ముందంజలో నిలిచింది. తొలుత ఖమ్మం సర్కిల్, ఆతిద్య మహబూబ్ నగర్ (ఓ ఎం సి) జట్ల మధ్య జరిగిన పోటీలో ఖమ్మం జట్టు 15-4,15-5 స్కోర్ తో విజయం సాధించింది. అదేవిధంగా రెండవ మ్యాచ్ లో ఖమ్మం, నిజామాబాద్ జట్లు తలపడగా 15-8,15-6 స్కోర్ తో ఖమ్మం జట్టు గెలుపొందింది. అదేవిధంగా మూడవ మ్యాచ్ లోఖమ్మం, నల్గొండ జట్లు పోటీపడగా నల్గొండ జట్టు 15-8,15-9 స్కోర్ కే పరిమిత మై ఓటమి పాలైంది. అదేవిధంగా నాల్గవ మ్యాచ్ లో ఖమ్మం, కరీంనగర్ జట్లు తలపడగా ఖమ్మం జట్టు 15-9,15-3 స్కోరు తో విజయ కేతనం ఎగుర వేసింది. ఈ పోటీల్లో ఖమ్మం జట్టు క్రీడా కారులు కోచ్ ప్రకాష్, మేనేజర్ బానోత్ ఉపేందర్ ల ఆధ్వర్యంలో టీమ్ స్పిరిట్ ప్రదర్శిస్తూ విజయ పరంపను కొనసాగిఒచారు. కాగా ఈ పోటీలను టిఎస్ఎస్పిడిసీల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ అలీ ఫారుఖీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగులకు ప్రతీ సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగానే పలు క్రీడల పోటీలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని ప్రదర్శిస్తూ ఈ పోటీలను విజయ వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెంట్రల్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షులు సి. శ్రీనివాస రావు, ప్రాజెక్ట్స్ అండ్ ఐటి డైరెక్టర్ టి.శ్రీనివాస్,ప్రాజెక్ట్స్ అండ్ ఐటి డైరెక్టర్ టి.శ్రీనివాస్,రూరల్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ పి. భిక్షపతి, మహబూబ్ నగర్ ఎస్.ఈ ఎన్. శ్రీరామ మూర్తి పాల్గొన్నారు......

# టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

## - విద్యార్థులు సమయాన్ని వృధా చేయకండి




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పదవ తరగతి విద్యార్థులు సమయం వృధా చేయకండని కే. సత్యనారాయణ రెడ్డి సూచించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కే. సత్యనారాయణ రెడ్డి, స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీ కే. ప్రభాకర్ రెడ్డి, మండల నోడల్ అధికారి కే. మోహన్ రావు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ఉద్దేశించి ఆర్జెడి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు రెండు నెలల సమయం మాత్రమే ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, పరీక్షా పత్రాలపై అవగాహన కలిగి ఉండి మానసిక ప్రశాంతత కోసం కొద్ది సమయం ఆటలు ఆడాలని పలికారు. ఉదయం, సాయంత్రం వేళలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు సమయపాలన పాటిస్తూ హాజరవుతూ సబ్జెక్టు లోని సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. పాఠశాల నందు నిర్వహించబడుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తొలిమెట్టు కార్యక్రమం అన్ని పాఠశాలల్లో సజావుగా అమలు చేయాలని, వర్క్ బుక్స్, పిరియడ్ ప్లాన్స్ వినియోగించాలని, పాఠ్యాంశ బోధనకు అవసరమైన టి.ఎల్.ఎం. వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ ఆధ్వర్యంలో గ్రామసభ

## పేదరికం లేని భారత్ మోడీ ప్రభుత్వ హామీ



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండల పరిధిలోని రుక్కీతండా గ్రామపంచాయతీలో వికసిత భారత ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనైనది. పేదల కోసం కనీసం మౌలిక సదుపాయాల కల్పన. మహిళలకు పొగ నుంచి విముక్తికి భరోసా ఇస్తూ ఉచితంగా ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణం. ప్రజలకు సురక్ష మంచినీటి పథకాలు. పీఎం జెన్ధన్ యోజన పీఎం సురక్ష బీమా యోజన. ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్యకార్డులు పీఎం ముద్ర యోజన. సుకన్య సమృద్ధి యోజన. రైతు సంక్షేమ భరోసా మొదలగు కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాకావత్ బీమా. ఏపీజీవీబీ పండితాపురం బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రకాష్. ఏఈఓ మున్ని. మండల వైద్యాధికారి ఎన్ చందన. పంచాయతీ కార్యదర్శి ఎల్ రాజేష్. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు. హెచ్ ఇ ఓ ధూప్ సింగ్. హెచ్ ఎ సుధాకర్ రాజు శ్రీనివాస్. డాక్టర్ సుదీప్ అంగన్వాడి ఆశలు తదితరులు పాల్గొన్నారు

# యంవివిప్రసాద్‌ను సన్మానించిన

## -గజల్ శ్రీనివాస్' చైతన్యవిద్యాసంస్తలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ః**

ఫిబ్రవరి 5,6,7 తేదీలలో రాజమండ్రి లో ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థలు ఆధ్వర్యంలో రాజరాజ నరేంద్రుని (గైటు కాలేజి) ప్రాగణంలో జరిగిన 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలలో వారి ఆహ్వానం మేరకు ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో వీరబ్రహ్మేంద్ర నగర్ కి చెందిన సహజకవి,సాహితి రత్నాకర్ ముచ్చర్ల వెంకట వర ప్రసాదుపాల్లోని తమ కవితా ప్రసంగాన్ని వేదికపై వినదించి ఎందరో సభికుల ప్రశంసలు పొందినారు. ఈ సందర్భంగా ప్రసాదు యంవివి(సాదు)ని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మరియు చైతన్య విద్యాసంస్థలు చైర్మన్లు కలిసి గౌరవ ప్రధమైన సన్మానము చేసినారు. గతంలో ప్రసాదు. తిరుపతి ప్రపంచ తెలుగు కళా ఉత్సవాలలో పాల్గొని విశేష ప్రతిభ కనపరిచి గజమాలతో సన్మానం పొందటం విశేషం. మన జిల్లాకు మన మండలానికి చెందిన ప్రసాదు యంవివి(సాదు) ఇలాంటి అత్యున్నత పురస్కారాలు పొందటం మన అందరికి సంతోషం. సాదు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో సన్మాన సత్కారాలు పొందాలని స్థానికుల వ్యక్తం చేస్తున్నారు.

# మండలంలో అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసిన సీడీపీవో..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 9) మండలంలోని అంగన్‌వాడీ సెంటర్లను ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి మంగళవారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని చర్లపల్లి, ఒడ్డుగూడెం, గాదెపాడు 1,2 అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన సీడీపీవో ప్రీ స్కూల్ కార్యక్రమ నిర్వాహణపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో అభ్యాసన సామగ్రీ ని పరిశీలించారు. కేంద్రాలలో నిత్యావసర వస్తువులు స్టాక్ రిజిస్టర్ల లో నమోదు చేసిన విధంగా ఉన్నాయా లేవా అని కొలతలు వేసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీడీపీవో అంగన్‌వాడీలకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ప్రతి రోజు అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చేలా వారికి రేషన్ ఇచ్చి సంతకాలు తీసుకోవాలని సూచించారు. 6 నెలల నుండి 3 ఏండ్ల పిల్లలందరికి రేషన్ ఇవాల్సి ఉంటుందన్నారు. కేంద్రం ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడపటానికి మోనిటరింగ్ కమిటీల మీటింగ్ క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. సీడీపీవో వెంట సూపర్‌వైజర్లు రమాదేవి, సుభద్ర, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సండ్ర వెంట కదిలిన దండు

### - కే.టీ.ఆర్ సారధ్యంలో సాగిన సమీక్ష సమావేశం



**సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, రానున్న లోకసభ, సంస్థాగత ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, తదితర అంశాలపై చర్చించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కేటీఆర్ సారధ్యంలో హైదరాబాద్ లో సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి సత్తుపల్లి మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకట వీరయ్య హాజరవ్వగా,ఆయన వెంట నియోజకవర్గంలోని అయా మండలాల నుండి పలువురు నాయకులు హాజరయ్యారు.సమీక్షలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై గట్టి పోరాటాలు చేపట్టాలని,ఏ ఒక్క హామీ నెరవేర్చకపోయినా ప్రజలతో కలిసి ఆందోళనలు,ధర్నాలు నిర్వహించి ,ప్రజలకు మద్దతుగా నిలవాలని. వచ్చే సంస్థ గత, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించే దిశగా కార్యకర్తలు పని చేయాలని తీర్మానించినట్లు తెలుస్తుంది.బి.ఆర్.ఎస్ కు ప్రజల్లో జనాధరణ రోజు,రోజుకు పెరుగుతుందని,ఆ ఆదరణను అందిపుచ్చుకుని వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఇరకాటంలో పెట్టాలని సూచించినట్లు తెలుస్తుంది. సత్తుపల్లి నియోజకవర్గం నుండి హజరయ్యిన వారిలో మున్సిపల్ చైర్మన్ మహేష్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, సదాశివునిపాలెం ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వరరావు,వార్డ్ కౌన్సిలర్లు ,నాయకులు దొడ్డా శంకర్ రావు, తుంబూరు దామోదర్ రెడ్డి,వల్లభనేని పవన్, మందలపు ప్రభాకర్, వినుకొండ వెంకటేశ్వంరావు,మరికంటి శ్రీను,రమేష్ తదితరులున్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో వలస కూలీలకు రగ్గుల పంపిణి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 9)పోలీసుల ఆధ్వర్యంలో సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంధ సంస్థ సహకారంతో మంగళవారం వలస కూలీలకు రగ్గులు పంపిణి చేశారు. కారేపల్లి మండలం గేటుకారేపల్లి బుగ్గవాగు వద్ద మిర్చి ఎరటానికి మహారాష్ట్ర చంద్రాపూర్ జిల్లా నుండి వచ్చిన వలస కూలీలు టెంట్ వేసుకోని ఉంటున్నారు.ఊరుగాని ఊరులో ఉంటూ చలికి అవస్ధలు పడుతున్న విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సమారిటన్స్ సంస్ధను సంప్రదించి వారి ద్వారా 40 మంది కూలీలకు రగ్గులను అందజేశారు. ఈసందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ వలస కూలీలు జీవనం కోసం అవస్ధలు పడుతున్నారని వారిని ఆదుకోవటం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.మండలంలో మరి కొంత మంది కూలీలకు చలికాలంలో రక్షణకు రగ్గులను అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుధాకర్, కిరణ్‌కుమార్, సీతారాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

### -ప్రిన్సిపల్ మైథిలి



**ఖమ్మం అర్బన్ సూర్య మేజర్ న్యూస్,జనవరి 9..**

ఐదో తరగతిలో ప్రవేశానికి గాను 2024-25 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ బీసీ గురుకులాల్లో దరఖాస్తులకు గడువును జనవరి 20వ తేదీ వరకు పొడి గించినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాల , టేకులపల్లి ప్రిన్సిపల్ మైథిలి తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని వివరించారు.ఫిబ్రవరి 11వ తేదీన రాత పరీక్ష ఉంటుందని మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన నవ జీవన ప్రియ



**వైరాసూర్యమేజర్ న్యూస్::-** సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనా రాయణ, ఐద్వా జిల్లా ఉపా ధ్యక్షురాలు మెరుగు రమణ దంపతుల కూతురు నవ జీవన ప్రియ (దొంతు ప్రియాంక) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశామని. మంగళవారం నవ జీవన ప్రియ మరణాంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంట్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పిన సామాజిక బాధ్యత, అభ్యుదయ భావాలు, ఆదర్శాల స్ఫూర్తితో జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని తన శరీరాన్ని దానం చేశామని అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. 27 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఉన్నతంగా ఆలోచించి శరీరాన్ని దానం చేసిన ప్రియను మమత మెడికల్ కాలేజీ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గుడిమెట్ల రజిత, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే..

### -సమాజ ఐక్యతకు భక్తే మార్గం..వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

మండలంలో సామ్యాతండా హనుమాన్ ఆలయంలో జరిగిన అయ్యప్ప,హనుమాన్ మాలధారుల ఇరుముడి,హోమం కార్యక్రమాలలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గని పూజలు చేశారు. అయ్యప్పల ఆశీర్వాదం తీసుకున్నారు. భక్తి కార్యక్రమాల ద్వారా ఐక్యత పెరుగుతుందని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు.సమాజ ఐక్యతకు భక్తే మార్గమని,ప్రతి ఒక్కరి భక్తి విశ్వాసాలను గౌరవించే తత్వం భారతీయతలో ఉందన్నారు.ఎమ్మెల్యే వెంట సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ)యూత్ కాంగ్రెస్ వైరా నియోజవర్గ ఉపాధ్యక్షులు దారావత్ వినోద్,ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు,గుగులోత్ హర్షానాయక్,భూక్యా రాంచందర్, లావుడ్యా వీరునాయక్,నునావత్ సాయికిరణ్,మవాంకుడోత్ గాంధీ, ఖమ్మం బీలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ రమాజ్యోతి పాల్గొన్నారు.

## క్రైస్తవులకు స్మశానవాటికలు ఏర్పాటు చేయాలి:-

### - వైరా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.స్టీవెన్ సన్



**సూర్య వైరా టౌన్(జనవరి09):-** స్థానిక మండల పరిధి గరిగపాడు గ్రామంలో గల దేవుని సంఘ ప్రార్థనా మందిరంలో మంగళవారం వైరా పాస్టర్స్,ఇవాంజెలిస్ట్ అసోసియేషన్ సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బి.స్టీవెన్సన్ మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రతి పట్టణం పల్లె కేంద్రాల్లో క్రైస్తవులకు స్మశాన వాటికలో నిర్మించాలని,అర్హులైన ప్రతి పాస్టర్స్ కి ప్రభుత్వ వేతనం అందించాలని,పేద పాస్టర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్ళు నిర్మించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్న క్రైస్తవులందరికీ కమిటీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో పాస్టర్స్ కమిటీ పెద్దలు యెహోషువ, అజరయ్య,సుధాకర్,కొర్నేలి, విజయరాజు,యేహెజ్కెల్, కమిటీ సభ్యులు కార్యదర్శి సురేష్,వైస్ ప్రెసిడెంట్ వినోద్, ట్రెజరర్ రూపస్ బాబు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోటీ ఏదైనా గెలుపు టాలెంట్ విద్యార్థులదే

### -విజేతలకు బహుమతులు అందించిన జాతీయ ఉత్తమ్మ ఉపాధ్యాయుడు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పోటీలు ఎక్కడ జరిగినా టాలెంట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి శహభాష్ అనిపించుకుంటున్నారు. మంగళవారం వేమన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన వేమన పద్య పఠన పోటీలలో సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి కొట్టే మౌనిషా ప్రథమ బహుమతిని, చిన్నంశెట్టి లాస్య ద్వితీయ బహువ ుతిని, మహమ్మద్ సానియా తృతీయ బహుమతిని సాధించి మెడల్స్, బుక్స్, సర్టిఫికెట్స్ ని అందుకున్నారు. అదేవిధంగా నక్క జోశ్విత్ చరణ్, అడపాశాంతి ప్రియ, మాగసాని పవిత్ర, దండమూడి షండేశ్వరి, చింతకింద హేమ సుహాసిని, మహమ్మద్ మారూఫ్, మహ మ్మద్ జునైరా మెహ్నా లు కు కన్సోలేషన్ బహుమతులు సాధించారు. విజేతలకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్ రాజు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులను టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్,తెలుగు టీచర్స్ భవాని,గంగాదేవిలు అభినందించారు.

## తారకరామారావును కలసిన కౌన్సిలర్‌లు



**వైరాసూర్యమేజర్ న్యూస్::-** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాదులో తెలంగాణ భవన్లో వైరా మున్సిపాలిటీ ఐదో వార్డు 11వ వార్డు కౌన్సిలర్లు వైరా నియోజకవర్గ పార్లమెంట్ కమిటీ సభ్యులు అయిన మాదినేని సునీత దారెల్లి పవిత్ర కుమారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు హైదరాబాదులో తెలంగాణ భవన్లో మంగళవారం జరిగిన ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అనంతరం చాంబర్లో తారక రామారావుని కలిశారు. వైరా నియోజకవర్గంలో పార్టీ ఓటమికి గల కారణాలు పరిస్థితులను కౌన్సిలర్లు ఆయనకు వివరించారు. కలిసిన కౌన్సిలర్లకు అధైర్యపడవద్దని రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని ఆయన తెలిపారు.

# అంతరించిపోతున్న ఇప్పపువ్వు సంపదను అభివృద్ధిలోకి తేవాలి



**–భద్రాచలం ఐటిడిఏ పీవో ప్రతీక్ జైన్..**

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) – అంతరించిపోతున్న ఇప్పపువ్వు సంపదను అభివృద్ధిలోకి తేవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులు వ్యవసాయంతో పాటు సీజనల్ పరంగా వచ్చే ఇప్పపువ్వు సేకరణను కూడా సేకరించుకొని ఆర్థికంగా స్వాలంబన దిశగా అడుగులు వేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఆవరణలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో ఇప్పపువ్వు మొక్కలను యూనిట్ అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలంలో రాములవారికి అతిపీతిపాత్రమైన ప్రసాదం ఇప్ప పువ్వు అని, రాములవారికి ఇప్పపువ్వు అంటే చాలా ఇష్టమని రాముల వారి ప్రసాదాలలో తప్పనిసరిగా ఇప్పపువ్వు కలుస్తుందని అన్నారు. అటువంటి మహిమగల ఇప్పపువ్వును మూడు నెలల సీజనల్ టైం లో గిరిజనులు సేకరించి, ఆర్థికంగా బలోపేతం కావడానికి ఇప్పపువ్వు మొక్కలను తన వంతు సహకారంగా పంపిణీ చేయడానికి పూనుకున్నానని, ప్రస్తుతం అటవీశాఖ వారి సహకారంతో 2500 మొక్కలను సేకరించి గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గిరిజన రైతులు తాము చేసుకునే వ్యవసాయంతో పాటు పొలం గట్ల పైన ఖాళీగా ఉన్న ప్రదేశాలలో , నర్సరీలలో ఇప్ప పువ్వుకు సంబంధించిన మొక్కలను పెంచి అంతరించిపోతున్న ఇప్పపువ్వు సంపదను వృద్ధిలోకి తేవాలని, అలాగే ఇప్పపువ్వు వలన కలిగే ప్రయోజనాలు లాభాలు గురించి గిరిజనులకు బాగా అవగాహన కలిగి ఉన్నందున గిరిజనులు ఇప్ప పువ్వును సేకరించి జీసిసికి అమ్మి ఆర్థికంగా బలోపేతం కావాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ఓ సురేష్ బాబు, ఏసీఎంఓ రమణయ్య ,ఏడి అగ్రికల్చర్ భాస్కర్ ,ఏటీడీవో నర్సింగరావు, మేనేజర్ ఆదినారాయణ ,ఐటీడీఏలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు గురుకుల కళాశాల విద్యార్థి ఎంపిక



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – ఖేలో ఇండియా ఖో ఖో పోటీలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం లోని గురుకులం కళాశాలలో ద్వితీయ సంవత్సరం సిఇసి చదువుతున్న విద్యార్థి కల్తీ దేవేందర్ కు జాతీయస్థాయి తమిళనాడులో 26న జరగబోయే పోటీలకు రాష్ట్రం తరఫున పాల్గొననున్నారు. జాతీయస్థాయిలో ఎంపిక కాబడిన దేవేందర్ ను గుండాల గురుకులం కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ జి హరికృష్ణ , వైస్ ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది పలువురు అభినందించారు.

## ఉద్యోగులకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసిన జియం ఆనంద్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా లో పనిచేస్తున్న ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు జిఎం ఆనంద్ ప్రమోషన్ ఉత్తర్వులను మంగళవారం నాడు అందజేశారు. తేది ఈనెల 1 నాటికి అర్హత కలిగిన యస్.ఎల్.పి / టైం బౌండ్ ప్రమోషన్స్ ఇవ్వడం జరిగినదని ఆనం తెలిపారు. ఇందులో భాగంగా మొత్తం 34 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారని వారికి వారి సంభందిత గని, విభాగా లకు ఉత్తర్వులు అందజేశామని ఏరియా తెలియజేశారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి నెలలో యస్.ఎల్.పి , టైం బౌండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని అందులో భాగంగా మంగళవారం ఉద్యోగులకు ఉత్తర్వులు అందజేశామని, అలాగే వీరికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలనీ, తమ విధులలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. అలాగే ఉత్తర్వులు అందుకున్న ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఫాతిమా షేక్ చరిత్రను భారతీయ అన్నీ భాషల్లో పాఠ్యాంశంగా చేర్చాలి



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్న్యూస్) – ఆధునిక భారతదేశ మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయురాలి చరిత్రను దేశంలోని అన్ని భారతీయ భాషలలోని పాఠ్యపుస్తకాలలోను ఆమే చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని తద్వారా ఆమెకు మనం ఇచ్చే గౌరవం ఇదేనని బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం అన్నారు. సోమవారం సంఘసంస్కర్త ఫాతిమా షేక్ 193 వ జయంతిని బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఐక్య వేదిక అధ్యక్షుడు శ్రీపాద సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిటికన ముసలయ్య,నబీసాహెబ్ షేక్ లు మాట్లాడుతూ యస్.సీ.,యస్.టీ.బీ.సీ,. ముస్లిం,మైనార్టీ బాలికల విద్యకు విశేష క్రుషి చేసి,ప్రత్యేక పాఠశాలలనడిపి విద్యనందించిన సావిత్రిబాయి పూలే సమకాలికులరాలు ఫాతిమా షేక్ అని గుర్తు చేసారు. ఆనాటి కాలంలో టీచర్ ట్రైనింగ్ చేసి ఉపాధ్యాయ వృత్తికి అర్హత సాధించిన వ్యక్తులుగా సావిత్రిబాయి,ముస్లిం ఉపాధ్యాయురాలి గా ఫాతిమా షేక్ ఖ్యాతిని సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ లేక బాలికలకు నానా అవస్థలు పడుతున్నారని వారికోసం కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని బాలికల కోసం ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయడం వల్ల డ్రాఫ్ఔట్స్ తగ్గుతాయన్నారు. సావిత్రిబాయి పూలే,ఫాతిమా షేక్ జయంతలను ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక సభ్యులు జగన్ మోహన్ రావు,రహీమ్,జోగారావు, మంజూర్,యస్.డీ.టీ హుస్సేన్, తాజుద్దీన్, శనగ రామచందర్ రావు పాల్గొన్నారు.

## సీ అండ్ ఎండి బలరాం నాయక్ కు శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన బలరాం నాయక్ కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శాలువాతో సన్మానం చేసి పూల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సింగరేణి సంస్థ నూతన ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా కింది స్థాయి నుండి ఐఆర్ఎస్ అధికారిగా ఎదిగిన బలరాం నాయక్ ద్వారా సింగరేణి కార్మికులకు, సింగరేణి సంస్థ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

## అంగన్వాడీలు సమయపాలన పాటించాలి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ప్రతి అంగన్వాడి టీచర్ సమయపాలన పాటించాలని ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ నిర్మల జ్యోతి అన్నారు. మండల పరిధిలోని మైబూబ్ నగర్, అన్నపురెడ్డిపల్లి, పాత బూరుగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం సిడిపిఓ సందర్శించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పలు రిజిస్టర్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రతి కేంద్రంలో రిజిస్ట్రేషన్ అయిన ఐదు సంవత్సరాలోపు పిల్లలకు ప్రతినెల ఎత్తు– బరువు రికార్డ్ చేయాలన్నారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు పోషన్ ట్రాకర్ , ఎన్హెచ్టిఎస్ యాపుల్లో ఆన్లైన్ చేయాలన్నారు. ఆమె వెంట సూపర్వైజర్ జి అరుణ, అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

## సింగరేణి సంస్థ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

**– సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్**



ఇల్లందు, సూర్య ( మేజర్ న్యూస్)–సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సమితి ఏర్పాటుచేసిన శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందిన వారు ఆయా వృత్తుల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ అన్నారు. 24 ఇంక్లైన్ ఏరియా సేవా సమితి శిక్షణా కేంద్రంలో నిర్వహించిన ముగింపు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. తొలుత శిక్షణ పొందుతున్న వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు సింగరేణి సేవా సమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని తద్వారా స్వయం ఉపాధి పొందాలని అన్నారు. ఇల్లందు ప్రాంత నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వేచి చూడకుండా సంస్థ ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో చేరి కుటుంబాలను పోషించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ కాలంలో శిక్షణ పొందిన వారు తయారుచేసిన వివిధ రకాల డిజైన్ వస్త్రాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) జీ.వి మోహన్ రావు కోఆర్డినేటర్ ఆఫీసర్ సాయిస్వరూప్, సేవా కార్యదర్శి కే విజయ, సమితి సభ్యులు శిక్షకులు పాల్గొన్నారు.



# జీతాల కోసం మున్సిపల్ కార్మికుల ధర్నా





**– ఫలించిన చర్చలు ముగిసిన ధర్నా.**

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్‌న్యూస్)– ఇల్లందు మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఐఎఫ్ టియు, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని పెంచిన వేతనాల బకాయిల ఏరియర్స్ చెల్లించాలని కార్యాలయం ముందు బైఠాయించారు. స్పందించిన కమిషనర్ నవీన్ తో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆర్ మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి, సిఐటియు ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఏ నభి,తాళ్లూరి కృష్ణ, ప్రజాపంద జిల్లా నాయకులు ఆర్ బోస్, సిపిఎం మండల కార్యదర్శి ఆలేటికిరణ్ లు చర్చలు జరిపారు. మూడు నెలల జీతాలు పెండింగ్లో ఉండడం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని జీతాలు ఇచ్చేవరకు ధర్నా విరమించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ నవీన్ కార్మిక నాయకులతో మాట్లాడుతూ ఒక నెల జీతం తక్షణం చెల్లిస్తానని రెండవ జీతం జనవరి 20 తారీకు వరకు లోపల చెల్లిస్తానని ధర్నా విరమించాలని, మునిసిపల్ కమిషనర్ నవీన్ నాయకులను కార్మికులను కోరగా కార్మికులు కార్మిక నాయకులు శాంతించారు. జీతాల కోసం ప్రతిసారి కార్మికులు ఆందోళన చేస్తేనే తప్ప జీతాలు వచ్చే పరిస్థితి లేదని ఇలా జరగవద్దని నాయకులు కమిషనర్ కు గుర్తు చేశారు. ఒకే రోజు చేపట్టిన ధర్నాలో కమిషనర్ నాయకులతో కార్మికులతో మాట్లాడటం చర్చలు ఫలవంతం కావడంతో కార్మికులు నాయకులు ధర్నా ముగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశావళి, అకౌంటెంట్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ కుమార్,చుక్క రామచందర్,బోయపోతుల వెంకన్న, భారతి, ఉమా వేణు, సంజీవ్,సంధ్య,మైబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాలమైన ప్రజా ఉద్యమం నిర్మించడమే రవీందర్ కి ఇచ్చే ఘనమైన నివాళి

**- రవీందర్ 3వ వర్ధంతి సభ లో సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**





ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించడమే కామ్రేడ్ తానం రవీందర్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చౌటిగూడెం గ్రామంలో అమరజీవి తానం రవీందర్ మూడో వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ రవీందర్ మండలంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజలందరి మనిషిగా పేదల మన్ననలు పొందాడని, ప్రజలకు కరోనా కాలంలో తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలు అందించారని గుర్తు చేశారు. పోడు భూముల పోరాటాలలో అనేక పర్యాయాలు జైలు జీవితం గడిపాడని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ భుక్యా రమేష్, మాలోతు రావూజ, నిమ్మల మధు, మంచాల సారయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, తానం రాంబాబు, తానం వెంకటమ్మ, తానం వంశీ, కోంద్రు రాఘవయ్య, ఓరుగంటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన చందర్ సింగ్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి స్వగృహంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య చందర్ సింగ్ కలిసి మర్యాదపూర్వకంగా మంగళవారం పుష్పగుచ్చం అందజేసారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనని పరిగణలోకి తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా సిపిఎస్ నురద్దు చేసి ఓ పి ఎస్ గా మార్చాలని, జీవో నెంబర్ 3 రద్దు చేసి, పునరుద్ధరించాలని, 317 జీవో లో నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి సొంత జిల్లాలకు తీసుకోరావాలని, ఏజెన్సీ డీఎస్సీ ని నిర్వహించాలని, వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి భూక్య ఈశ్వర్ నాయక్ , డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్మావత్ అరుణ్, టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణోత్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 13న ప్రజాభవన్ లో పూజ కార్యక్రమం



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరులోని ప్రజాభవన్ లో ఈనెల 13వ తేదీన పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు చే పూజా కార్యక్రమము నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని శ్రీనివాసరావు(వాసు) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్పీకి ఘన సన్మానం.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజ్ ను మంగళవారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ పాల్వంచ ఏ ఎస్పీగా రోహిత్ రాజ్ పనిచేసిన సమయంలో శాంతి భద్రతల విషయంలో ఆయన అనుసరించిన శైలిని జిల్లా ప్రజలు మరిచిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం లీగల్ అడ్వైజర్ మెండు రాజమల్లు, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, జె.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను మర్యాద పూర్వకంగా కలసిన మైనార్టీ నాయకులు,

కొత్తగూడెం టౌన్ ,సూర్య ( మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రోహిత్ రాజు ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో అశ్వరావుపేట నియోజకవర్గ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ జిల్లాలో ఆయన పనిచేసిన సమయంలో శాంతిభద్రతల విషయంలో అయన అనుసరించిన శైలిని జిల్లా ప్రజలు మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఫజల్ బక్ష పాల్గొన్నారు.



## ఖమ్మం ఏ ఎస్పీ మౌనిక ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి రాము



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– ఇటీవల ఐ పి ఎస్ ట్రైనింగ్ పూర్తి చేసుకొని మొట్టమొదటి సారి ఖమ్మం జిల్లా ఏ ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన పోరిక మౌనికను దోస పాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు,శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోస పాటి రాము మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మనుషుల రవాణాపై అవగాహన శిబిరం





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ,మహిళా శిశు సంక్షేమ శాఖ భద్రద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా 2వ రోజు శిక్షణను స్థానిక కమ్యూనిటీహాల్, రాహుల్గాంధీ నగర్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం స్థానిక సీడీపీఓ కనకదుర్గ హాజరై జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మన దేశం లో పెద్ద మొత్తం లో జరుగుతుందని,దీని నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అలాగే కొత్తగూడెం జిల్లాలోనే మొదటి ట్రైనింగ్‌ను పాల్వంచలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ట్రైనింగ్ అంగన్వాడీ టీచర్స్‌కి ఇవ్వటం వలన గ్రామాలలో మొదటి గురువు అంగన్వాడీ టీచర్ కనుక గ్రామాలలో ఎక్కవగా ముందు చట్టాలు గురించి, అవగాహన కల్పించటానికి ఈ ట్రైనింగ్ చక్కిటి పునాది అన్నారు. గ్రామం లో ఉండే అంగన్వాడీ టీచర్ అందరితో మంచి సంబంధాలను ఏర్పార్చుకుని అందరిని గమనిస్తూ ఉండాలని ఏదైనా విషయం ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలనీ, ప్రతి అంగన్వాడీటీచర్ తమ పరిధిలోని అన్ని వర్గాల ప్రజల సామజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమతం చేయాలన్నారు. అనంతరం ప్రజ్వల సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ మాట్లాడుతూ ప్రజ్వల సంస్థ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత ఐసిడిఎస్ , పోలీస్ , జ్యూడిషల్ శాఖలలో సమన్వయము తో ఇప్పటి వరకు 28000 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందన్నారు . నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురి అవుతున్నారని వారిని గమనిస్తూ అప్రమత్తం చేయాలనీ అన్నారు. అక్రమ రవాణా సంబందించిన చట్టాల గురించి వివరించారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అంగన్వాడీ టీచర్ లకు అవగాహనా కల్పిస్తూ సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేస్తున్నామని అన్నారు. సమస్య ఎదురైనప్పుడు సంబంధిత టోల్ ఫ్రీ నంబర్స్ 100, 181, 1098, 1930, 108 లను ఉపయోగించాలి. ఈ శిక్షణలో టీచర్లకు లఘు చిత్రల ద్వారా, బృంద చర్చల ద్వారా స్కిట్ ప్లే ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు రాష్ట్ర స్థాయిలో విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమీషనర్ అనుమతి తో ప్రజ్వల ఫౌండర్ ఎంఎస్ . సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమం లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్ సురేష్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్, టీచర్స్ సంగం నాయకురాలు పద్మ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి



**–డీఈవో వెంకటేశ్వరచారి**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ప్రతి పాఠశాలలో సమయం ప్రకారమే పదవతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఆయన మండల పరిధిలోని మోరంపల్లిబంజర ఉన్నత పాఠశాలలో ఉదయం సమయంలో పది విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముసలిమడుగు ఎంపీపీఎస్ ప్రార్థన సమయానికే హాజరై పాఠశాలలో పనిచేసే ఓ ఉపాధ్యాయుడు ఐదు నెలలుగా అనధికారికంగా గైర్హాజరవుతున్న విషయం తెలుసుకుని నోటీసులు ఇవ్వాలని ఎంఈవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఈవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పామాయిల్ రైతుల సమస్యలపై ప్రజాభవన్‌లో వినతి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–గత ప్రభుత్వంలో తెలంగాణలో 20 లక్షల ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు పేరుతో ఆయిల్‌ఫెడ్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ పామ్ గ్రోవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్ష, కార్యదర్శులు వినతిపత్రంలో పలు సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం ఆయిల్‌ఫెడ్‌కు నియమించిన చైర్మన్, సంబంధిత అధికారులు రాష్ట్రంలో వివిధ ప్రైవేట్ కంపెనీలక ఏరియా అలాట్‌మెంట్, కొత్త ప్రాంతాలలో నర్సరీల ఏర్పాటు, ఫ్యాక్టరీల నిర్మాణం, నాణ్యత లేని విత్తన మొలకలు దిగుమతి తదితర అంశాలలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని కోరారు. ధరల పతనం నేపథ్యంలో రైతులు నష్టాల పాలౌతున్నారని కొత్తగా సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం లేదని కావున తమరు జోక్యం చేసుకొని టన్ను ధర రూ. 20వేలు తగ్గకుండా చర్యలు తీసుకొని పామాయిల్ రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి మహేశ్వరెడ్డి, కె పుల్లయ్యలు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా మైనారిటీ నాయకులు

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రోహిత్ రాజు ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. కరీమ్ పాషా మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ నాయకులు గౌసుద్దీన్, లక్ష్మీదేవి పల్లి మండల మైనార్టీ అధ్యక్షులు అయుబ్ ఖాన్, బూర్గంపాహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి మీరా, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లు తప్పనిసరి

**– వాహనదారులు భద్రతా నియమాలను పాటించాలి**

**–జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ట్రాక్టర్ల యజమానులు ట్రక్కుల వెనుక భాగాన రేడియం స్టిక్కర్లను అంటించి వెనుక నుండి వచ్చే వాహనదారులకు కనిపించే విదంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇప్పటికే జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా జిల్లా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# భూ నిర్వాసితులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించండి ..




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని అన్నదైవం రెవెన్యూ ప్రాంతాల మీదుగా సీతారామ ప్రాజెక్ట్ కాలవనిర్మాణంలో భాగంగా భూమి కోల్పోతున్న భూ నిర్వాసిత రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూ నర్వాసితులు నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ ప్రియాంక అలాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నపురెడ్డిపల్లి మండలం అన్నదైవ రెవెన్యూ లో 149.22 ఎకరల భూమిని కోల్పోతున్నామని, రెవెన్యూ, సీతారామ అధికారులు సర్వే చేసి భూ నిర్వాసిత రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు చెల్లించలేదని వెంటనే నష్టపరిహారం చెల్లించాలని జిల్లా పాలన అధికారికి విన్నవించుకోగా ఆమె ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే చెల్లిస్తామన్నారన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత రైతులు చింతం నరసింహారావు, ఇస్లావత్ మనోజ్, కురసం సులోచన, ధారావత్ శంకరయ్య, కురసం శివ, లాకావత్ చెన్నారావు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు గిరి బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఉల్లాసంగా.. ఉత్సాహంగా గిరి బిడ్డల విజ్ఞాన ప్రదర్శనలు**

**-ఆకట్టుకున్న బాల బాలికల ఆటపాట...**

**-రెండో రోజు కొనసాగిన ఇగ్నైట్ ఫెస్ట్...**

**- డిప్యూటీ సెక్రటరీ ఎం, శ్రీనివాసరెడ్డి...**




భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-ఆలోచన రేకెత్తించే విజ్ఞాన ప్రదర్శనలు...! అబ్బురపరిచే కళా సవ్వడి...! వీరు పిల్లలా...?! లేక పిడుగులా సంభ్రమాశ్చర్యం...! భళా గిరి బిడ్డలు...! భద్రాచలం గిరిజన గురుకులం విద్యాసంస్థలో గిరి బిడ్డల పెస్ట్.. ఆ బాల గోపాలన్నీ మరిపిస్తోంది.ఇందుకు సంబంధించి వివరాలు....భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ స్టేట్ ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోస్ ప్రోగ్రాం రెండవ రోజు మంగళవారం కూడా ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి 33 జిల్లాలకు చెందిన 1500 మంది బాల బాలికలు ఈ ఇగ్నైట్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. యూత్ పార్లమెంటు, యుఎన్ఓ, ఫ్లోర్ ఆర్ట్, స్పెల్ బి,ఫ్యాషన్ షో, వ్యాసరచన, వకృత్వ, స్పాట్ డ్రాయింగ్, వీడియో మేకింగ్, స్టోరీ టెల్లింగ్, సైన్స్ ఫెయిర్, పాటల పోటీ, గ్రూప్ డాన్స్ తదితర 28 అంశాల్లో పోటీలు నిర్వహిస్తుండగా బాల బాలికలు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గెలుపొందిన బాలబాలికలకు పారితోషికంతో పాటు, ప్రశంసా పత్రం, ట్రోఫీలు అందజేస్తున్నారు. ప్రతి పోటీ రసవత్తరంగా సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రీజియన్ లో నిర్వహించిన ఇగ్నేట్ ఫెస్ట్ లో పాల్గొని గెలుపొందిన బాల బాలికలు ఈ స్టేట్ మీట్ లో పాల్గొంటూ ఉండటంతో.. ప్రతి పోటీ ఆసక్తికరంగా సాగుతోంది. ప్రధానంగా యూత్ పార్లమెంట్, యుఎన్ఓ సెట్టింగ్, బాలబాలికల ప్రదర్శిస్తున్న తీరు అపురూపంగా ఉంటుంది. నిజంగా ఇది పార్లమెంటు, ఐక్యరాజ్యసమితి కార్యాలయాల సమావేశ ప్రాంగణాల..?! అని ఆశ్చర్యపరిచేలా బాలబాలికల ప్రదర్శనలు ఉంటున్నాయి. పట్టణంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బాల బాలికలు ఈ ఇగ్నైట్ ఫెస్ట్ లో పాల్గొని, గిరి బిడ్డలు ప్రదర్శిస్తున్న విద్యా వైజ్ఞానిక, సాంస్కృతిక అంశాలను పరిశీలిస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

**-ఇగ్నైట్ విజ్ఞానాన్ని పంచుతుంది ఎం. శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సెక్రటరీ**

భద్రాచలం గిరిజన గురుకులంలో నిర్వహిస్తున్న ఇగ్నైట్ ఫెస్ట్ ఇతోష్ గిరి బిడ్డలకు ఎంతగానో విజ్ఞానం పంచుతోందని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ అకాడఎం. శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇగ్నైట్ పేస్ట్ లో రెండవ రోజు మంగళవారం జరిగిన వివిధ అంశాలకు సంబంధించిన పోటీలను స్వయంగా పరిశీలించి అనంతరం మాట్లాడారు. మొత్తం 28 అంశాల్లో బాలబాలికలు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి తరలివచ్చిన బాలబాలికలకు మర్చిపోలేని వేడుకని తెలిపారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా బాలబాలికల్లో మరింత సృజనాత్మక శక్తి పెంపొందుతుందన్నారు. విద్యతోపాటు గిరి బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలంటే ప్రతి అంశంపై దృష్టి సారించి ముందుకు సాగాలని కోరారు. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని ఆయనవెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాల బాలికలకు, స్టాఫ్ కు భోజన, వసతి సౌకర్యం కల్పించి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఇగ్నైట్ ఫెస్ట్ లో ఉల్లాసంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని, వారు అనేక అంశాల్లో అవగాహన పొందుతున్నారని తెలిపారు. చిన్నప్పటినుంచే గెలవాలనే తపన వారికి ఇప్పటినుంచే అలవడుతోందని వెల్లడించారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి అన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు సాగుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఓఎస్డి, సీఈ ఎస్ సుమలత ,భద్రాచలం ఐటిడిఏ గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు , వరంగల్ ఆర్ సి ఓ డి ఎస్ వెంకన్న , మహబూబ్ నగర్ ఆర్ సి ఓ కే నాగార్జున, మహబూబాబాద్ ఆర్ సి ఓ పి అగస్టీన్ , నల్గొండ ఆర్ సి ఓ కే లక్ష్మయ్య ,అదిలాబాద్ ఆర్ సి ఓ వి గంగాధర్, మెదక్ ఆర్ సి ఓ సంపత్ కుమార్ , భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, స్టాఫ్, పాల్గొన్నారు.

# కార్మిక వర్గానికి అండగా ఉంటాం

**- సింగరేణిలో కొత్త భూగర్భ బావులు తీసుకొస్తాం**

**- పాల్వంచ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తాం**

**- జర్నలిస్టుల ఇంటి కల నెరవేరుస్తాం**

**- ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు**

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక వర్గానికి అండగా ఉంటామని, సింగరేణిలో కొత్త భూగర్భ బావులు తీసుకొస్తామని, జర్నలిస్టుల ఇంటి కల నెరవేరుస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరం పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేనీ సాంబశివరావు పట్టణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి విలేకరులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు గతంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో శ్రీకారం చుట్టానన్నారు. కొత్తగూడెంలోని బైపాస్ హరిత హొటల్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి నిధులు మంజూరు చేయించాను అన్నారు. రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఎంతోమంది మహెూన్నతుల సమ్మేళనం అని ఆయన అన్నారు. గతంలో ఎంతోమంది మహానుభావులు కార్మిక నాయకులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించారన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ పై అపార నమ్మకంతో గెలిపించిన కార్మిక సమస్యలపై పోరాడి వారి జీవితాలకు వెలుగు బాటలు వేస్తామన్నారు. సింగరేణిలో బొగ్గు తరిగిపోతున్న ఈ సమయంలో కొత్త బావులకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. సింగరేణి సంస్థలు ఏఐటీయూసీ ఆవిర్భవించి 84 సంవత్సరాలు కాలం పూర్తయిందని. రాష్ట్ర ప్రభుత్వంలోని పనిచేస్తున్న ప్రభుత్వ ప్రైవేటు ప్రైవేటు ఉద్యోగుల ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో సిపిఐ పార్టీ సిపిఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ముందుంటుందని చెప్పారు. నేటి సమాజంలో కామ్రేడ్ల పాత్ర ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంటుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లోని జంట పట్టణాలైనా పాల్వంచ కొత్తగూడెం రెండు ప్రాంతాలను కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం లో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చలు జరిపి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. ఎంతోకాలంగా జర్నలిస్టులు జర్నలిస్టులు వేచి చూస్తున్నా ఇళ్ల స్థలాల పరిష్కారం కొరకు త్వరలోనే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజకుమార్ వంగా వెంకట్, వీరస్వామి, కృష్ణమూర్తి, మండల కార్యదర్శులు చంద్రగిరి శ్రీనివాసరావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, సిపిఐ జిల్లా నాయకులు దుర్గారాశి వెంకన్న, గెద్దాడి నగేష్, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి లో ఇసుక ట్రాక్టర్ల హల్ చల్

**-ఇన్నోవా కారును ఢీకొన్న ట్రాక్టర్లు**

**-ఇసుక ట్రాక్టర్లు అదుపులోనికి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి జిల్లాలోని టేకులపల్లి మండలంలోని సాయన్నపేట సమీపంలో అటవీ శాఖ అధికారుల కారును వెనకనుంచి ఢీ కొట్టివెళ్లేందుకు ప్రయత్నించిన ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్ల సంఘటనలో అటవీ శాఖ సిబ్బంది ప్రమాదం నుండి బయటపడిన సంఘటన మంగళవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.ఇల్లందు అటవీశాఖ రేంజ్ పరిధిలో అనిశెట్టి పల్లి సమీపంలో ఉన్న మొరేడువాగు నుండి ట్రాక్టర్ల ద్వారా టేకులపల్లి పోలీస్ స్టేషన్ రహదారి మీదుగా ఇల్లందు ప్రాంతానికి రాత్రి వేళల్లో యదేచ్ఛగా కొనసాగుతున్న, ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు అటవీ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించి ,ఇల్లందు డివిజన్ పరిధిలోని రోజుకొక ఎఫ్ ఆర్ ఓ, సిబ్బందితో రాత్రి వేళలో నిఘా పెట్టినట్లు తెలిపారు. అటవీశాఖ అధికారుల వాహనాలను పసిగడుతుండడంతో వ్యక్తిగత ప్రైవేటు వాహనాల్లో అటవీశాఖ అధికారులు నిఘాను తీవ్రతరం చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు టేకులపల్లి మండలం సాయన్నపల్లి ప్రాంతంలోరెండు ఇసుక ట్రాక్టర్లను ,ఇన్నోవా కారుతో ఒక ఎఫ్ ఆర్ ఓ నలుగురు సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ఇన్నోవా కారును ఢీ కొట్టి ఇసుక ట్రాక్టర్లు వెళ్లేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ ఘటనలో అటవీశాఖ అధికారులకు ప్రమాదం తప్పగా,ఇన్నోవా కారు దెబ్బతింది.అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఇల్లందు అటవీశాఖ డిపో కి తరలించారు.కొన్ని రోజులుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదన్న సమాచారంతో నిఘా తీవ్రతరం చేసిన అందులో భాగంగా అందులో భాగంగా వచ్చిన సమాచారంతో కొమరారం ఎఫ్ ఆర్ ఓ మరి కొంతమంది సిబ్బంది ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవాలని ప్రయత్నించగా ఒక ట్రాక్టర్ తప్పించుకునే క్రమంలో రివర్స్ తిప్పుతూ అటవీశాఖ కారును ఢీకొంది.అప్రమత్తమైన సిబ్బంది రెండు ఇసుక ట్రాక్టర్లు ఇసుకను డంపు చేసి వెళ్తున్న మరో ట్రాక్టర్ ను పట్టుకున్నారు.ఈ ఘటనపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## దందాగిరి, దాదాగిరి కి పాల్పడితే చట్ట పరంగా చర్యలు

**-ఫారెస్ట్ వాహనాన్ని ఢీకొని దాడికి ప్రయత్నించారు**

**- ఇల్లందు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుగులోత్ నాగేశ్వరరావు**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- అక్రమ మార్గంలో ఆటవి సంపాదన దోచుకుంటూ దందా గిరి, దాదాగిరి చేస్తే సహించేది లేదని ఇల్లందు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుగులోత్ నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న డాక్టర్లను అడ్డుకున్నందుకు అధికారులపై దాడి చేయడానికి ప్రయత్నించి అధికారుల వాహనాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇల్లందు టేకులపల్లి మార్గ మధ్యలోని అడవి ప్రాంతంలో అర్ధరాత్రి ఇసుక రవాణా చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఆటవి అధికారులు ట్రాక్టర్లను ఆపడానికి ప్రయత్నించగా రివర్స్ లో తమ వాహనాన్ని ఢీ కొట్టి వెళ్లారని నాగేశ్వరరావు అన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి మరో ఇద్దరు బీట్ అధికారులతో కలిసి రెక్కీ నిర్వహిస్తుండగా అడవిలో రెండు ట్రాక్టర్లు ఇసుకలోడుతో కనిపించాయని, వాటిని ఆపి అడగడానికి ప్రయత్నించగా ఒక ట్రాక్టర్ రివర్సో వచ్చి తమ వాహనాన్ని ఢీకొట్టగా అక్కడ ఉన్న ఆర్ అండ్ బి సూచిక బోర్డుకు తట్టి వాహనం ఆగిపోయిందని, లేనిచో పక్కనే ఉన్న లోయలో పడి ఉండేదని ఆయన అన్నారు. ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని నిందితుల పై పోలీసులకు తెలియపరచినట్టు తెలిపారు. గతంలో కూడా ఇదే విధంగా అక్రమార్కులు అటవీశాఖ సిబ్బందిపై దాడులకు పాల్పడ్డారని, ఏదేమైనప్పటికీ తాము ఎలాంటి అవంతరాలు ఎదురైనా విద్యుక్త ధర్మాన్ని పాటిస్తామని ఆయన తెలిపారు.

# ఎన్‌పీఎస్‌తో ప్రమాదంలో ఉద్యోగుల జీవితాలు

## -కారేపల్లి రైల్వే స్టేషన్ ముందు రిలే కార్మికుల నిరహారదీక్ష...




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగుల జీవితాలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం పడిరదని కారేపల్లి రైల్వే జంక్షన్ స్టేషన్ సూవర్నిటెండెంట్ పిడమర్తి ప్రసాద్ అన్నారు. మంగళవారం కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట ఆల్‌ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్(ఏఐఆర్‌ఎఫ్), దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎస్సీఆర్‌ఎంయు)ఆధ్వర్యంలో నూతన పెన్షన్ రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్దించాలని డిమాండ్‌తో రిలే నిరహార దీక్షలను చేపట్టారు. ఈదీక్షలను స్టేషన్ సూపరిన్టెండెంట్ పిడమర్తి ప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) తోనే ఉద్యోగికి ఆర్థిక భరోసా లభిస్తుందని,నూతన పెన్షన్ విధానంతో ఉద్యోగులు పదవీ విరమణ అనేక ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు.ఉద్యోగుల భవిష్యనిధిని షేర్ మార్కెట్‌కు తరలించి ఉద్యోగుల పొదుపు డబ్బులు ప్రభుత్వం జూదం ఆడుతుందని విమర్శిం చారు. నూతన పెన్షన్ విదానం రద్దు అయ్యే వరకు పోరాడుతామన్నారు. ఈ దీక్షలకు సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉద్యోగులు,కార్మికుల జీవితాల్లో వెలుగు వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో రైల్వే యూనియన్ నాయకులు భూక్యా బాలాజీ,నల్లమాద రమేష్,భూక్యా శ్రీను, వైరా శ్రీను,హైమలత ,శ్రీలత,సురేష్, రాజు, వీరన్న,శివ,చిన్న,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాజా రాధాకృష్ణ మూర్తి 18 వర్ధంతి



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

భూ పంపిణీ జాతీయ స్థాయిలో రాజకీయ ఎజెండా గా మార్చిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు, వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కాజా రాధాకృష్ణ మూర్తి 18 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ రంగం పై గుత్తాధిపత్యం కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి అని అన్నారు, సాగు భూములు కోసం పోరాటం జరిగిన స్థితి నుంచి నేడు భూ కార్పొరేటీకరణ, కేంద్రీకరణ వైపు ప్రభుత్వ విధానాలు ఉన్నాయి అన్నారు ప్రపంచీకరణ ప్రవైటీకరణ యుగం దేశ ప్రజలకు ఆహార భద్రత లేకుండా చేస్తుంది అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు డబ్బులు వెంటనే రైతులు ఎకౌంటు లకు బదిలీ చేయాలని కోరారు రాష్ట్రం లో సమగ్ర పంటల బీమా పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా మణి, మల్లెంపాటి రామారావు, శాఖ కార్యదర్శి గుమ్మా నరిసింహారావు ఇమ్మడి వీరభద్రం, దెవభక్తిని నరిసింహారావు, కాజా కృష్ణ,పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి,నారికొండ అమరేంద్ర, చిత్తారు మురళి,పాపగంటి రాంబాబు కిన్నెర మోతీ, కిన్నెర నారాయణ, పుచ్చకాయల రామయ్య, గోడ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంగాపురం తండాలో సిపిఐ శాఖా సమావేశం

## -ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

## -సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాల్తియా శ్రీనివాస్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని మంగళవారం మంగాపురం తండా సిపిఐ గ్రామ శాఖ సమావేశం భూక్యా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాల్తియా శ్రీనివాస్ మాట్లాడుతూ..... రాబోవు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి అని అన్నారు.నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కీలకంగా పనిచేశామని గుర్తు చేశారు.రాబోవు గ్రామపంచాయతీ, ఎంపిటిసి ఎన్నికలలో పొత్తులు వున్న లేకపోయినా ఒంటరి పోరాటానికైనా సిద్ధపడాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా పోరాటాల కోసం పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సంవత్సరం మన గ్రామం నుంచి ఎక్కువ సభ్యత్వాన్ని నమోదు చేసి మండల పార్టీకి అందజేయాలని తెలియజేశారు.ఈ శాఖ సమావేశంలో గ్రామంలో ప్రజలకు ఏ అవసరం ఉందో వాటి కోసం కొన్ని తీర్మానాలను ఏకగ్రీవంగా మొత్తం తీర్మానించారు. వాటి కోసం పోరాటం చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గుగ్గులోతువెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు,బ్రహ్మం,శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లోఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశం

## -దిశ నిర్దేశం చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.. కేటీఆర్

**ఖమ్మం, (సూర్య బ్యూరో)**





ఖమ్మం లాంటి ఒకటి.. రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ని పూర్తిగా తిరస్కరించలేదు అనడానికి మనం సాధించిన ఫలితాలే నిదర్శనం అని బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ పేర్కొన్నారు. మంగళ వారం పార్లమెంటరీ స్థాయి సమావేశం లో ఆయన మాట్లాడుతూ,39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీ తో చేజారిపోయాయని తెలిపారు.కొన్ని చోట్ల మరికొన్ని కారణాలచేత కోల్పోయామని ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని సమీక్షించుకుని ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు.ఇప్పటికీ జరిగిన సమావేశాల్లో ఆత్మవిమర్శ జరిగిన సంగతి తెలిసిందే. ఖమ్మం సమీక్ష 7 వది అని,రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటిందనీ వచ్చిన తెల్లారినించే మా వాగ్దానాలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో కాలాయపన దిశగా అడుగులేస్తున్నదని ఆ పార్టీ నెల రోజుల పోకడ స్పష్టమౌతున్నదనీ విమర్శించారు.వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైందన్నారు.ఇదిలాగే కొనసాగే పరిస్థితి ఉన్నది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు..గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది కూడా అదే. 1983లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన అనంతర రాజకీయపరిణామాలను గమనిస్తే ఈ విషయం అర్థమౌతుందన్నారు.1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పార్టీని తిరస్కరించి కాంగ్రెస్ గెలిపించిన ప్రజలు కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసాన్ని కోల్పోయారనీ.ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అనంతరం జరిగిన నాటి లోకసభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యిందనీ తెలిపారు.ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీ ని తిరిగి భారీ మెజారిటీ తో గెలిపించిన సంగతి తెలిసిందేనని ఈ వాస్తవం మనం మరువగూడదనీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీ కి వుండదు అనేది గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి రుజువైందని తెలిపారు.ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ మీద వత్తిడితెస్తూ తెలంగాణ ప్రజలకోసం బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని ఈ దిశగా మనందరం కార్యోన్ముఖులం కావాల్సివుంటుందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్తిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ ను గెలిపించిందని పదేండ్ల అనతికాలం లోనే దేశానికే ఆదర్శంగా నిలబెట్టింది. తెలంగాణ గళం బిఆర్ఎస్.. తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే నని స్పష్టం చేశారు.రాబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదామని,తెలంగాణ సాధించిన ఘనతను ప్రతిష్టను వెలుగొందుతున్న తీరుకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా నిబద్ధత కలిగిన బిఆర్ఎస్ కార్యకర్త.. నాయకునిదేనని పేర్కొన్నారు.నాడు తెలంగాణ సాధించుకున్న ఉద్యమ స్ఫూర్తితో నిన్నటిదాకా సాధించిన ప్రగతి దీప్తిని తిరిగి నిలబెట్టుకుందామని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించుకుందాం.అని పేర్కొన్నారు.అధికారంలో ఉన్నప్పటి కన్నా ప్రతిపక్షంలో ఉంటేనే మరింత పోరాట పటిమ చూపగలమనిమనమంతా ఉద్యమంలో గట్టిగా పోరాడిన వాళ్ళమే. మొన్న అసెంబ్లీ సమావేశాల్లో మా పోరాట పటిమ చూశారనీ.రానున్న రోజుల్లో కేసీఆర్ అసెంబ్లీ కొస్తే ఇంకా ఎలా ఉంటుందో ఊహించుకోవాలి అని పేర్కొన్నారు.కేసీఆర్ అధికారంలో ఉండటం కన్నా ప్రతిపక్షంలో ఉండటమే డేంజరస్. సీఎం అనే రెండక్షరాల కన్నా కేసీఆర్ అనే మూడు అక్షరాలే పవర్ ఫుల్ అనిఫిబ్రవరిలో కేసీఆర్ ప్రజల మధ్యకు వస్తారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు ముగియగానే అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలు ఉంటాయన్నారు.త్వరలోనే రాష్ట్ర ,జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతీ రెండు మూడు నెలలకోసారి అన్ని కమిటీల సమావేశాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం సీటును కచ్చితంగా గెలవాల్సిందేనని దిశా నిర్దేశం చేశారు.

# తోపుడు బండి ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం



**కల్లూరు సూర్య న్యూస్ జనవరి (9) :**

పట్టణంలో కప్పల బంధం రోడ్డులో గల బాలికోనత పాఠశాలలో విద్యను అభ్యర్థిస్తున్న విద్యార్థినిలకు వారి విద్యకు ఉపయోగపడే విధంగా 16 వేల రూపాయల విలువగల గ్రంధాలయ పుస్తకాలను మంగళవారం తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాదిక్ అలీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ జరుపల లక్ష్మి ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా సాధిక్ అలీ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు 10 బై 10 జీపీఏ పాయింట్స్ సాధించే విద్యార్థినిలకు అక్షరాల 25 వేల , రూపాయలు నగదు, పారితోషకము అందజేస్తానని , సాదిక్ అలీ వారికి భరోసా కల్పించారు. గత సంవత్సరంలో ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతన స్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థిని వన్నె పూర్వపు సస్మిత కు ఐదువేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారని పాఠశాలలో నెట్ సౌకర్యమునకు అవసరమైన సంవత్సరము అంతయు ఖర్చును అందజేస్తానని, కంప్యూటర్కు కావలసిన యుపిఎస్ ను త్వరలో వారికి సమకూర్చ గలనని భరోసాను వారికి కలుగజేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థిని కూడా ఒకరి కంటే ఒకరు పట్టుదలతో పోటీపడుతూ , మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆయన వారికి తెలియజేశారు. ప్రతి విద్యార్థిని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదపడతాయని, అన్నారు విద్యార్థినిలు విద్యా , క్రీడా, అన్ని రంగాలలో రాణించాలని, ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తోపుడు బండి ఫౌండేషన్ అధినేత సాదిక్ అలీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి పద్మ ,జరుపల లక్ష్మి, విద్యార్థినిలు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో నిరుపేదలైన వీధి వ్యాపారులకు గొడుగులు వితరణ










**ఖమ్మం (సూర్య బ్యూరో)**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో లయన్ సభ్యులు కే.వి.వి ప్రసాదు ఆర్థిక సహకారంతో రు.4500/- ల విలువగల (3) మూడు గొడుగులు ఖమ్మం లోని నిరుపేదలైన వీధి వ్యాపారులకు ఖమ్మంలోని కాలువ వొడ్డు ఆంజనేయ స్వామి గుడి వద్ద అమ రోజు దుర్గారావు శ సయ్యద్ సల్మా లకు రెండు గొడుగులు రైల్వే స్టేషన్ ఆనంద భవన్ వద్ద కనుకుర్తి అశోశ్ కి ఒక గొడుగు వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు టి. క్రిష్ణారెడ్డి లయన్ సభ్యులు కాకర్ల మల్లిఖార్జన రావు, కల్వకుంట్ల గోపాల్, అవోపా క్రిష్ణమూర్తి, ఏటుకూరి శ్రీనివాసరావు, మేకా దుర్గా నాగేశ్వరరావు, మాటేటి రవి అధ్యక్షులు శ్రీ టి.కృష్ణారెడ్డితదితులు పాల్గొన్నారు.

# రామమందిర ప్రారంభోత్సవం.. యూపీలో విద్యాసంస్థలకు సెలవు



లఖ్‌నవూ: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. మరికొన్ని రోజుల్లోనే ప్రాణప్రతిష్ఠ నిర్వహించనున్న నేపథ్యంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం భారీఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఈ వేడుకను పురస్కరించుకుని జనవరి 22న రాష్ట్రంలోని విద్యాస ంస్థలకు సెలవు ఇస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. "అయోధ్య ధామ్‌లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శ్రీరామ్ లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థలకు సీఎం సెలవు ప్రకటించారు" అని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

రామాలయ వేడుకను 'జాతీయ పండుగ'గా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఆ రోజు రాష్ట్రంలోని మద్యం దుకాణాలన్నీ మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యికి పైగా రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు రైల్వేశాఖ వర్గాలు ఇప్పటికే ప్రకటించాయి.

# ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించిన

## -మండల స్పెషల్ అధికారి,ఎంపీడీవో



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను మండల స్పెషల్ ఆఫీసర్,ఉద్యానవనశాఖ జిల్లా అధికారి రమణ, ఎంపీడీవో కే.జమాలరెడ్డి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...... మండలంలో 22,600 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.ఇప్పటివరకు 8,500 దరఖాస్తులను ఆన్లైన్ చేశారని తెలిపారు. దరఖాస్తులు ఆన్లైన్ చేసేటప్పుడు తప్పులు దొరలకుండా జాగ్రత్తగా నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈనెల 12లోగా డేటా ఎంట్రీని పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# వికసిత భారత్ సంకల్పయాత్ర ఆధ్వర్యంలో గ్రామసభ. ....



**కుసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండల పరిధిలోని ముత్యాల గూడెం గ్రామపంచాయతీలో వికసిత భారత ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనైనది. పేదల కోసం కనీసం మౌలిక సదుపాయాల కల్పన. మహిళలకు పొగ నుంచి విముక్తికి భరోసా ఇస్తూ ఉచితంగా ఉజ్వల గ్యాస్ కలెక్షన్లు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణం. ప్రజలకు సురక్ష మంచినీటి పథకాలు. పీఎం జెన్ధన్ యోజన పీఎం సురక్ష బీమా యోజన. ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్యకార్డులు పీఎం ముద్ర యోజన. సుకన్య సమృద్ధి యోజన. రైతు సంక్షేమ భరోసా మొదలగు కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మయాంక్ సింగ్, డైరెక్టర్ పూర్ణిమ సీఎం ఓ లక్ష్మణ్, డైరెక్టర్ ప్రభాహరి,రవిష్ ప్రసాద్, సత్య ప్రసాద్ , డిపిఓ బొల్లికొండ శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి ఎంపీ ఓ రామచంద్రరావు పిహెచ్సి వైద్యాధికారి కిషోర్ వివిధ మండల శాఖ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులందరిని గుర్తించాలి



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ ఉద్యమ కారుల ందరిని ప్రభుత్వం గుర్తించాలని మండల జేఏసీ కన్వీనర్ గిద్దగిరి సత్యనారాయణ కోరారు. మంగళవారం ఏన్కూరులో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, 25 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని ప్రకటించటంతో జీవితాల్లో వెలుగు నింపినట్లయిందన్నారు. ఉద్యమాల్లో పాల్గొని అమరులైన వారు, జైలు జీవితం గడిపిన వారినే కాకుండా ఉద్యమంలో సంవత్సరాల తరబడి పాల్గొని ఆర్థికంగా నష్టపోయిన వారిని గుర్తించటానికి ప్రభుత్వం కమిటీ వేయాలన్నారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కూడా ఉద్యమకారులకు ఇచ్చే రాయితీలను ఇవ్వాలని సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో కో%శీ%టు సాంబయ్య, దేశిని గణేష్, ఇంజం దేవదాస్, కొవ్వూరి నాగేశ్వరరావు, మోర బోయిన కృష్ణ, కోడెం వెంకటేశ్వర్లు, ఇటుకల రాజు, కొరివి భాస్కరాచారి పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి

**– అమలు చేయకపోతే వారిపై చర్యలు తప్పవు**

**– పది బై పది రిజల్ట్ తెప్పించే బాధ్యకూడ వారిదే.**

**–ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – రాబోయే పదవ తరగతి పరీక్షల్లో గిరిజన విద్యార్థిని, విద్యార్థులు పదికి, పది గ్రేడ్ సాధించి అత్యుత్తమ మార్కుల తో పాస్ కాకపోతే ఏ టి డి ఓ లు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ల పై వేటుతప్పదని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీకు జైన్ అన్నారు. ఆశ్రమ పాఠశాలలు ,వసతి గృహాలు, పి ఎం హెచ్ స్కూల్స్ విద్యార్థి నీ, విద్యార్థుల సదువుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు.మంగళ వారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ మందిరం నుండి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ,పీఎంహెచ్ హాస్టల్స్ లో పనిచేయుచున్న ఏటీడీవోల పరిధిలోని హెచ్ఎం, వార్డెన్ లతో రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన అనంతరం, ఆయన మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా పరిధిలోని 10 ఆశ్రమపాఠశాలలు,08 హాస్టల్స్, 12 పీఎంహెచ్ హాస్టల్స్ లో దాదాపు 550 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి వరకు చదువుతున్నారని, తప్పనిసరిగా 10 బై 10 రిజల్ట్ వచ్చేలా గిరిజన విద్యార్థిని, విద్యార్థుల పట్ల సంబంధిత హెచ్ఎంలు, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు , నూరుకు, నూరుశాతం పాస్ చేసే బాధ్యత వారిదే అన్నారు. స్థానికంగా లేని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు అన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని,పదవ తరగతి పరీక్షల నిర్వహణకు వంద రోజుల ప్రణాళిక ప్రకారం డైలీ స్లిప్ టెస్ట్, వారం వీక్లీ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని, సులభ పద్ధతిలో ఇంగ్లీషు ,లెక్కలు విద్యార్థుల చేత చేయించడానికి రూపొందించిన వీడియో గ్రాప్ ను తప్పనిసరిగా పిల్లలకు నేర్పించాలని, ఈ గ్రేడ్ ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. హెచ్ఎం, వార్డెన్లు, సబ్జెక్టు టీచర్లు అందరూ తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని, పాఠశాలలకు సరఫరా చేసిన స్టడీ మెటీరియల్స్, కంప్యూటర్, సిసి కెమెరాలు, టీవీలు సక్రమంగా పనిచేయాలని, ప్రొజెక్టర్ పనితీరు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తున్నది, వాటి వివరాలు పొందుపరచాలని, కంప్యూటర్, ప్రొజెక్టర్ డైలీ విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేకంగా ఒక టీచర్ నామినేట్ చేయాలని, అందుకు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. 10వ, తరగతిలో స్లో లెర్నర్ విద్యార్థుల కొరకు రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ,సబ్జెక్ట్ టెక్స్ట్ బుక్స్ ఇప్పటికే సరఫరా చేసినందున ప్రతిరోజు విద్యార్థిని, విద్యార్థుల చేత వారికి అర్థమయ్యే రీతిలో చదివించాలని, పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకొని ప్రత్యేకమైన మెనూ ప్రకారము పౌష్టికా ఆహారం అందించాలని , విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు మెనూ సక్రమంగా అందించకపోతే చర్యలు తప్పవు అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు రాత్రిపూట చదువుకోడానికి కరెంటు ప్రాబ్లమ్స్ ఉన్న కాడ డిడి ట్రైబల్ వెల్ఫేర్,ఏటీడీ ఓ ప్రతిపాదనలు సిద్ధం చేసి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని వద్దకు పంపించాలని పివో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఎన్. విజయలక్ష్మి, ఏసీఎమ్ఓ నాగేశ్వరరావు, వైరా ఏటిడిఓ జహీరుద్దీన్, , హెచ్ఎంలు ,వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముని్సపల్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి.

**– కార్మికులకు డ్రెస్ మెటీరియల్ అందజేసిన ఎమ్మెల్యే కూనంనేని.**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తప్పనిసరిగా వారికి శ్రమకు తగ్గ వేతనం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో కమిషనర్ స్వామి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్మికులకు డ్రెస్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వివిధ విభాగాల్లో పనిచేస్తూ ప్రధానంగా రోడ్లను డ్రైనేజీలను పరిశుభ్రంగా ఉంచేందుకు తెల్లవారుజాము నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి ఈ మున్సిపల్ కార్మికులు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# డీఎంఎఫ్టీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**– సి అండ్ ఎండి బలరాంకు వినతిపత్రం**

**– బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణిలో డీఎంఎఫ్టీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సీ అండ్ ఎండిగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన బలరాం కు అభినందనలు తెలియజేసి, డీఎంఎఫ్టి నిధుల అవకతకలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ బొగ్గు, ఇసుక, ఇతర ఖనిజాల తవ్వకాల ద్వారా వచ్చే ఆదాయం నుండి కేటాయించిన నిధుల్లో 60 శాతం నిధులను సింగరేణి ప్రభావిత గ్రామాల్లో, 40 శాతం ప్రభావితం లేని గ్రామాల్లో ఖర్చు చేయాలి కానీ అందుకు విరుద్ధంగా సింగరేణికి సంబంధం లేని జిల్లాలకు సుమారు రూ.507 కోట్లను అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ కు సుమారు రూ.279 కోట్లను, మైనింగ్ శాఖకు రూ.5 కోట్లను దారి మళ్లించారని ఆరోపించారు. కోట్ల రూపాయల సింగరేణి డీఎంఎఫ్టి నిధులను దారి మళ్లించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, చేనిగారపు నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, నాని, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లి మండలంలోని ట్రాక్టర్ల యాజమానులు ట్రాక్టర్ ట్రాలీలకు , ఇంజన్లును రాత్రిసమయంలో నివారించేందుకు రేడియం స్టిక్కరింగులు ఏర్పాటు చేసుకోవాలని టేకుపల్లి సిఐ. ఎస్ఐ .ఏ.ఇంద్రసేనారెడ్డి రమణారెడ్డిలు సూచించారు. రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించుటకు టేకులపల్లి మండలంలోని గ్రామాలలో ట్రాక్టర్లు కు రేడియం స్టిక్కర్లు మంగళవారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణలో ట్రాక్టర్ల యజమానులు సహకరించాలని తెలిపారు. ఇంకా సిక్కరింగ్, రేడియం లేని వారు అందరు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# షార్ట్ సర్క్యూట్ తో బొలెరో వాహనం దగ్ధం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని రేగళ్ల గ్రామానికి చెందిన అజయ్ అనే యువకుడు తన పొలంలోని వడ్లు గడ్డిని తోలుకునేందుకు బొలెరో వాహనంలో తీసుకు వెళ్తుండగా తన పొలంలోనే షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో బొలెరో వాహనంతో పాటు వడ్లు గడ్డి పూర్తిగా దగ్ధమైపోయాయిన సంఘటన మంగళవారం జరిగింది. భారీ మంటలు ఎగసిపడటంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేసరికి బొలెరో వాహనం అందులోని వడ్లు గడ్డి పూర్తిగా దగ్ధం అవ్వడమే కాకుండా పక్కన ఉన్న ఒక గుడిసెకు కూడా మంటలు అంటుకోవడంతో పూరి గుడిసె కూడా పూర్తిగా కాలిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన అజయ్ అనే యువకుడు నూతనంగా బొలెరో వాహనం కొనుక్కొని పది రోజులు కూడా కావడంలేదని అక్కడి స్థానికులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఆ యువకుల్ని ఆదుకొని నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని అధికారులను స్థానికులు కోరారు. లక్ష్మీదేవిపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో లక్ష్మీదేపల్లి ఎస్సై సంతోష్ అక్కడికి చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



# ఏపీ అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య




**– సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు**

**– ఏపీ అంగన్వాడీలకు మద్దతుగా నిరసన కార్యక్రమం**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్లు ఆయాల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని ఇది జగన్ ప్రభుత్వ నియంతృత్వానికి పరాకాష్ట అని సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు విమర్శించారు. గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని నిరసిస్తూ ఏపీ అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతుగా సిఐటియు కొత్తగూడెం అంగన్వాడి హెల్పర్స్ అండ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్మిక పోరాటాలపై నిర్బంధాన్ని ప్రయోగించిన ఏ ప్రభుత్వం కూడా మనగలలేదని జగన్కు కూడా అదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో మున్సిపల్ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు సమ్మెబాటపడుతుంటే ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యల గురించి ఆలోచించకుండా నిర్బంధంతో ఉద్యమాన్నించి వేసే కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు. కార్మిక ఉద్యమాలనుంచి వేయాలను చూసిన ప్రభుత్వాలన్నీ పతనమయ్యాయని దానికి ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల స్పష్టమైన ఉదాహరణ అని జగన్ ఈ విషయాన్ని గమనించి ఆంధ్రాలో కార్మిక పోరాటాలని అణిచివేయడానికి బదులు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆలోచించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఏ ప్రాంతంలో పోరాటం చేసిన సిఐటియు వారికి అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు కళావతి, శైలజ, శారద, జుబేదా, శైలజ, భవాని, సరస్వతి, రజిత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**– సంఘీభావం తెలిపిన సేవాలాల్ సేన జిల్లా నాయకులు**




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఆటో డ్రైవర్స్ యూనియన్ నిరసన దీక్షకు సేవాలాల్ సేన జిల్లా నాయకులు సంఘీభావం తెలిపారుసేవాలాల్ సేన నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికులు గత నెల రోజులుగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బర్మావత్ హరినాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు వారి కుటుంబానికి పోషించుకునే పరిస్థితి లేకుండా చేశారని అన్నారు ఆటోపై తీసుకున్నా ఫైనాన్స్ కూడా కట్టుకునే పరిస్థితి లేక చాలామంది ఆటో కార్మికులు వారి ఆటోను ఫైనాన్స్ కంపెనీలకు ఇచ్చేస్తున్నారని కాబట్టి ఆటో కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు జిల్లా ప్రచార కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా నాయకులు ధరావత్ కృష్ణ నాయక్, ఆటో యూనియన్ కార్మికులు మర్రి కృష్ణ, ఆటో యూనియన్ కో కన్వీనర్ నరేష్, జిల్లా అధ్యక్షులు లకావత్ రమేష్, టౌన్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా నూతన ఎస్పి రోహిత్‌రాజుని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రోహిత్ రాజుని జిల్లా కాంగ్రెస్ నాయకులు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభకాంక్షలు తెలియచేశారు. అలాగే గతంలో వారు అడిషనల్ ఎస్పీగా ఉన్న సమయంలో వారు అందించిన సేవలను గుర్తుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంథోటిపాల్, అర్జున్‌రావు, మాజీ సింగరేణి జి.ఎం ఆనంధరావు, జిల్లా మహిళా కార్యదర్శి దివ్య, సుజాతనగర్ మండల మహిళా అధ్యక్షురాలు సుజాత, ఎస్సీసెల్ నాయకులు ప్రసాద్, కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంతోటి రాజు, ఆశు అస్లాం, తధితర నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి అశ్వాపురం మండలంలో పలు సమస్యలపై వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే.ఖదీర్, మండల నాయకులు ఓరుగంటి రమేష్, బూరెడ్డీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంకిత భావం సమర్థత కలిగిన సేవా తత్పరుడు

**- చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**

**- అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దెల**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – అంకిత భావం సమర్థత కలిగిన సామాజిక సంబంధాలు కూడా నెలకొల్పే సేవా తత్పరుడు ఎన్.బలరాం నాయక్ అని అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దెల శివకుమార్ కొనియాడారు. సింగరేణి సిఎండిగా బాధ్యతలు చేపట్టిన బలరాంను మంగళవారం తన ముఖ్య సంఘ నాయకులందరితో కలిసి హెడ్ ఆఫీస్‌లోని సిఎండి ఛాంబర్‌లో పూల బొకేలు అందించారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ బలరాం నాయక్ మహబూబ్నగర్ జిల్లాలోని చిన్నకు గ్రామంలో జన్మించి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అంకితభావం కృషి దీక్ష దక్షితలతో కష్టపడి చదివి అత్యున్నతమైన ఐఆర్ఎస్ సాధించారని తెలిపారు. సింగరేణి లాంటి ప్రతిష్టాత్మక సంస్థకు ఉన్నతమైన డైరెక్టర్ పా గా నియమితులై అటు సింగరేణి సంస్థ అభివృద్ధికి ఇటు కార్మికుల సంక్షేమానికి అహర్నిశలు పాటుపడుతున్న వారి విశిష్ట సేవలను గుర్తించి నేడు ప్రజా ప్రభుత్వంగా కొనియాడ బడుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి

రేవంత్ రెడ్డి మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల వారసుడు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో అత్యంత ప్రతిష్టాత్మక సింగరేణి సంస్థకు అత్యంత ఉన్నతమైన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమించడం యావత్ దళిత జాతికి, తెలంగాణకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, విశ్రాంత సింగరేణి జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, రాష్ట్ర చర్మకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కూసపాటి శ్రీనివాస్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా హనుమంతు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి సమ ప్రాధాన్యత

**– వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి, రాజ్‌కుమార్**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం రెండింటికీ సమ ప్రాధాన్యతనిస్తూ గుర్తింపు సంఘ భాద్యతను నెరవేరుస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్రకమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం శేషగిరిభవన్ నందు జరిగిన యూనియన్ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్, కార్పొరేట్ బ్రాంచ్ జనరల్ బాడీ సమావేశానికి వారి ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. గడిచిన ఆరేళ్ళ బీఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ హయాంలో కార్మికులకు ఎలాంటి న్యాయం జరగకపోగా పైరవీలతోనే కాలం వెళ్లదీశారని విమర్శించారు. ఒక్క కొత్త భూగర్భ గని ప్రారంభించలేని దుస్థితి నెలకొందని అన్నారు. ఇష్టారాజ్యంగా సింగరేణి సొమ్మును, కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టడం మినహా గత గుర్తింపు సంఘం సంస్థకు, కార్మికులకు చేసిన మేలు ఏమిలేదన్నారు. కొత్త భూగర్భ గనులు, బొగ్గు ఆధారిత పరిశ్రమలు, కార్మికులకు సొంతింటి కల అమలు, కార్మిక చట్టాలు, హక్కుల రక్షణే ధ్యేయంగా ఏఐటీయూసీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. యాజమాన్యానికి అన్నివిధాలా సహకరిస్తూ సంస్థను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు వంగ వెంకట్, జి.వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ స్వాతి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ముగ్గుల పోటీలు






ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 14న జరుపుకునే సంక్రాంతి పండగ సందర్భంగా ఎంతో అత్యంత ప్రియమైన ముగ్గుల పోటీని బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, నాయకులు పాయం ఆంజనేయులు, మహిళా నాయకురాళ్లు ఒంగోరు నాగమ్మ, జెర్రిపోతుల శాంతమ్మ, తాళ్లూరి పద్మ ఆధ్వర్యంలో సంజయ్‌నగర్‌లో అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్ పోటీలలో మహిళలు ఎంతో ఉల్లాసంగా, సంతోషంగా, ఉత్సాహపరితంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐద్వా కమిటీ ప్రధాన కార్యదర్శి మందపు జ్యోతి పాల్గొని ప్రసంగించారు. మహిళలు ప్రతి కుటుంబంలో బిజీగా ఉన్న తరుణంలో ఈ పోటీలను నిర్వహించి ఉల్లాసపరచడం ఎంతో ఆనందదాయకం అన్నారు. నేడు మహిళలు సమాజంలో పురుషులతో పాటు సమానంగా పనిచేస్తూ జీవనం గడుపుతున్నారని ఇద్దరు పని చేయకపోతే కుటుంబం గడవడం కష్టంగా మారిందన్నారు. మార్కెట్లో నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోతూ విద్యా వైద్యం ఖర్చులు అమాంతం అన్నారు. మహిళలు చదువులో రాణించి పురుషులతో పాటు సమానంగా ఉద్యోగాలు చేసి స్వాలంబన సాధించాలన్నారు. మహిళలు ఎక్కడ పని చేసిన ఎక్కడికి వెళ్లినా చిన్నచూపు చూస్తున్నారని, ప్రతి వాడకు కరాటే శిక్షణ, ఎక్సర్సైజ్ షెల్టర్లు నిర్మించాలని ప్రభుత్వం శిక్షణ ఇప్పించాలని అప్పుడే స్త్రీలు మనోధైర్యాన్ని కలిగి ఉంటారన్నారు. మహిళలపై దారుణాలు ఎక్కువ జరుగుతున్న తరుణంలో మహిళలు నిబ్బరాన్ని కలిగి ఉండి ధైర్యంగా పోరాడి ఎదురు నిలవాలన్నారు. సమాజంలో మహిళలకు 33% చట్టసభల్లో కల్పించడం లేదని ఆమె అన్నారు. ఉద్యోగులలో చదువులో మరి ఇతర విషయాల్లో కల్పిస్తే సరిపోదని చట్టసభల్లో 33 శాతం కల్పించడం మూలంగా రాజ్యాధికారంలో మహిళల శక్తి సమాజానికి ఉపయోగపడుతుందన్నారు. మహిళలు రాజకీయ శక్తిగా ఎదగాలన్నారు. మహిళలకు కావలసిన హక్కులను 33% రిజర్వేషన్ రిజర్వేషన్ వలన పొందవచ్చు అన్నారు. చట్టసభలో 33% అమలు కావడం కోసం మహిళలందరూ ఐక్యంగా ఉండి పోరాడాలి అన్నారు. చటసభల్లో రిజర్వేషన్ కల్పిస్తే మద్యపానం నిషేధంతో పాటు మహిళల హక్కులను పొందవచ్చు అన్నారు. కుటుంబంలో తల్లి మొదటి గురువు అని తమ సంతానాన్ని క్రమశిక్షణలో భయభక్తుల్లో పెంచాలని పెద్దలంటే గౌరవం చూపించాలని,చిన్నలంటే ఆప్యాయత అనురాగం చూపించే విధంగా తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే బోధించాలన్నారు. స్త్రీలకు ఎంతో గౌరవాన్ని ఇచ్చే విధంగా చిన్నప్పటినుంచే చెప్పాలని అమె సూచించారు. అనంతరం ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి స్వర్ణ కుమారి, ద్వితీయ బహుమతి రాజ్యలక్ష్మీ, తృతీయ బహుమతి స్వరూప గెలుచుకున్నారు. మ్యూజికల్ చైర్స్‌లో ప్రథమ బహుమతి రాజ్యలక్ష్మి, సాధించగా సెకండ్ ప్రైజ్ రాధిక సాధించింది. ఈ కార్యక్రమంలో సంధ్య, జె.బున్నిసా, జ్యోతి, సంధ్య నాగేశ్వరరావు, దాస్యం, నాగమణి, దాస్యం ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజుల కాంగ్రెస్ పాలన పట్ల సర్వత్ర హర్షం

**– ప్రజాపాలన, గ్రామసభల ద్వారా పల్లెల్లోకి అధికారులు**



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన అంతమై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన నూతన ప్రభుత్వం రాకతో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చినట్టుగా ఉందని కాంగ్రెస్ నేతలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య దేవా నాయక్ అన్నారు మండల కేంద్రమైన టేకులపల్లి లో 30 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై వారు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలిపేందుకు వీలుగా ప్రజా పాలన సభలు ఎంతో మేలు చేకూర్చాయన్నారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజా పాలన గ్రామసభల ద్వారా ప్రభుత్వమే దరఖాస్తులు అందజేసి అధికారుల పరిశీలనలో తీసుకోవడం జరిగిందన్నారు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండేందుకు వీలుగా ప్రతి దరఖాస్తుకు సంబంధిత లబ్ధిదారులకు రసీదు ఇవ్వడం జరిగిందన్నారు ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వానికి తమ సమస్యలను విన్నవించుకుని అవకాశం కల్పించిందని తెలిపారు కొంతకాలంగా సకాలంలో జీతాలు అందక ప్రభుత్వోద్యోగులు, పెన్షనర్లు ఇబ్బంది పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే జీతాల చెల్లింపును గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించి. జనవరి నెల ఒకటిన ఇవ్వవలసిన జీతాల చెల్లింపును నాలుగో తేదీనాటికి ముగించడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చింది అన్నారు. ఈ మేరకు కాస్త అటూ ఇటూగా మొదటి నెలలోనే ప్రభుత్వం తాను ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు. 100 రోజుల పాలనలో ఆరు గ్యారెంటీ పథకాల అమలకు శ్రీకారం చుట్టి దశలవారీగా పథకాల అమలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారుపెట్టుబడులకు కట్టుబడి ఉన్నామంటూ.. పారిశ్రామికవృద్ధికి పెద్దపీట వేస్తూ.. నగరాల అభివృద్ధికినగిషీలు చెక్కుతూ.. మత్తులేని చైతన్యపుతెలంగాణ కోసం గట్టి పట్టుదలతో సాగిన ఈ నెలరోజుల పాలన బాధ్యతగా సాగిందని పేర్కొన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజా ఆమోదం పొందిందని అన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

**-నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం.**

**- కార్మికులు అప్పగించిన భాధ్యతను విస్మరించంబోం.**

**-వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యస్పష్టం చేశారు.మంగళవారం ఇల్లందులోని విఠల్ రావుభవన్ లో జరిగిన విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి, కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లొ మందు, విందులు ఏరవేసి ఓటుకు నోట్లు పంచి అనైతికంగా గెలిచిన సంఘం ఐఎన్టియుసి అని అన్నారు.కార్మికులు ఇల్లందులో ఏఐటియుసి ని ఆదరించారని 264 ఓట్ల తొ నైతికంగా ఏఐటియుసి గెలిచిందని అన్నారు. కార్మికులు యూనియన్ పై విశ్వాసం తొ ఓట్లు వేసి గుర్తింపు సంఘగా గెలిపించారని,వారి విశ్వాసాన్ని వమ్ము చేయకుండా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్మించి హక్కులు సాధించేదిశగా ఏఐటీయుసి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య కార్మికుల సమస్యలపై మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ యూనియన్ నుంచి వచ్చిన ఆపరేటర్ లు యూనియన్ లొ చేరగ వారికి సీతారామ్య కండువా కప్పి ఏఐటీయూసీలోకి సాదరంగా ఆహ్వానించారు. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, టిజెవస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ,బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, మైనింగ్ స్టాఫ్ కరుణ శంకర్ ,ఫిట్ కార్యదర్శులు మంచాల వేంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, భానోత్ బాలాజీ, దాట్ల వేంకటేశ్వర్లు,హుసేన్, శ్రీనివాస్, సమ్మయ్య,నూనె శ్రీనివాస్, దాట్ల శ్రీకాంత్, ఇంతియాజ్, శంకర్, సిద్ధార్థ్, భూషనమ్, కిషోర్, వీరన్న, జయరాజ్,సామల శ్రీనివాస్,రవి, లక్ష్మీనర్సయ్య, గుగ్గిల్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఆదాయపు పన్ను శాఖ అవగాహన సదస్సు

**-అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరుకావాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) –ఆదాయ వ్యయ వివరాలు నివేదిక తయారు, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ద్వారా టిడిఎస్ చేపించుట తదితర అంశాలపై పాటించడంపై బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టరేట్ కార్యాలయపు సమావేశపు హాలులో ఆదాయపు పన్ను శాఖ సంయుక్త కమీషనర్, టిడిఎస్ రేంజ్, హైదరాబాద్ నిర్వహించనున్న అవగాహన సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని నిబంధనల ప్రకారం పన్నులు మరియు ఈ టిడిఎస్ తయారు చేయడంలో పాటించాల్సిన నిబంధనలు, ఆదాయపు పన్నుచట్టం 1961 నిబంధనల ప్రకారం పన్ను మినహాయింపు మరియు చెల్లింపులలో లోపాలను సెమినార్ లో అవగాహన కలిస్తారని కలెక్టర్ చెప్పారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని, ఎలాంటి మినహాయింపు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.



# ఈ ఎస్ ఎస్ ట్రై కార్ పథకాల కు రిలీజ్ అయిన సబ్సిడీ ఫండ్ వెంటనే లబ్ధిదారులకు అందజేయాలి



– ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్....

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):– ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ ఎస్ ఎస్ ట్రైకర్ పథకాలకు రిలీజ్ అయిన సబ్సిడీ ఫండ్ ఈ నెల 22వ తేదీ నాటికి అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఎంపీడీవోలకు ఆదేశించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయం లోనికాన్ఫరెన్స్ హాలు నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా ఈ ఎస్ ఎస్ ట్రైకర్ పథకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులలో ఉన్న రెండు ఎకౌంటులకు ఒక వెయ్యి 15 మంది లబ్ధిదారులకు సంబంధించి %బఎ% యూసి వెంటనే అందజేయాల్సిందిగా ఎల్డీఎంలకు ఆదేశించారు. గ్రౌండ్ చేసిన స్కీములను ఓబి ఎంఎంఎస్ లో యూ టిలైజేషన్ సర్టిఫికెట్లను అప్లోడ్ చేయాలని ఎంపీడీవోలను ఆయనఆదేశించారు. మండలాల పరిధిలోని ప్రతి నర్సరీలో ఇప్ప పువ్వు చెట్లను గిరిజన రైతులు వారి వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసుకునే విధంగా ఎంపీడీవోలు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని, ఇప్ప చెట్లు పామ్ పాన్స్ లను గుర్తించి గిరిజనులు వారి వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసుకునే విధంగా ఎంపీడీవోలు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్.ఓ సురేష్ బాబు, రామ్ కుమార్ పాల్గొన్నారు.

# నూతన హంగులతో భవన సముదాయాల నిర్మాణం చేపట్టాలి



– త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేసి వ్యాపారులకు అందించాలి

– సింగరేణి వ్యాపార సముదాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సింగరేణి సిఎండి బలరాం

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం పట్టణంలోని రైతు బజార్ ఏరియాలోని సింగరేణి వ్యాపార సముదాయాలను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో కలిసి మంగళవారం పరిశీలించారు. వ్యాపారులను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సింగరేణి సంస్థకు చెందిన ఈ సముదాయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు సింగరేణి అధికారితో కలిసి కూనంనేని ఈ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఈ భవనాలు పురాతనమైనవి కావడం వలన వ్యాపారస్తులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులకు చెప్పారు. పాత భవనాల స్థానంలో వెంటనే కొత్తవి నిర్మించాలని, వ్యాపారులకు నష్టం జరగకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలనీ కోరారు, సముదాయాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల నుండి అనునిత్యం వ్యాపార కార్యకలాపాలు చేయుటకు అనేక మంది రైతులు, వ్యాపారస్తులు వస్తుంటారని అన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఆధునిక పద్ధతిలో కొత్త భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రస్తుతం వ్యాపారాలు చేసుకుంటున్న వారికే అప్పగించాలని. వారి వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు గెద్దాడి నగేష్, వంగా వెంకట్ ఉన్నారు.

# క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు



– "గెట్ టూ గెథర్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్" టోర్నీలో ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్) – క్రీడలను ప్రోత్సహిస్తేనే భావితరాల ప్రతిభను మెరుగుపరచవచ్చని, వారి ఉజ్వల భవిష్యత్తుకు సైతం అది నాంది పలుకుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని మేషన్ కాలనీ గ్రౌండ్ లో జరిగిన "గెట్ టూ గెథర్ ఫ్రెండ్స్ క్రికెట్ మ్యాచ్" కార్యక్రమంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ గ్రూప్స్, కవిత డెంటల్ క్లీనిక్, సాయిప్రియా జ్యులరీస్, దువ్వా సింహాచలం జ్యులరీస్ సౌజన్యంతో జరిగిన ఈ మ్యాచ్ లో పుష్పా లెవెన్, యంగ్ స్టార్స్ లెవెన్, చంటీ లెవెన్, ఏసీసీ లెవెన్, ఎస్సీసీఎల్ లెవెన్, ఆర్గనైజర్స్ లెవెన్ టీములు నాకౌట్ మ్యాచ్ లు ఆడి తమ ప్రతిభను చాటుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో ఏసీసీ లెవెన్ జట్టుపై యంగ్ స్టార్స్ జట్టు విజయాన్ని సాధించి కప్ ని కైవసం చేసుకుంది. అనంతరం ఈ టోర్నమెంట్ బహుమతుల ప్రధానం కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఈ రోజుల్లో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని,



ప్రతీ ఒక్కరు క్రీడల్లో రానిస్తూ తమ ప్రతిభాపాతవాళ్లని వెలికితీయాలన్నారు. ఆటకి వయసుతో సంబంధం లేకుండా కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వెటరన్ క్రికెటర్స్ అందరినీ ఒక వేధిక మీద చేర్చి కన్నుల పండుగగా ఈ టోర్నమెంట్ నిర్వహించిన ఆర్గనైజర్లు పుష్ప రాజ్, దుష్యంత్, రాజేష్ దేవర్ల వారి మిత్ర బృందాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం విన్నర్స్, రన్నర్స్ జట్టులకు ఆయన బహుమతులను అందజేశారు.

## షెడ్యూల్ ప్రకారం ప్రజా పాలన దరఖాస్తులను పూర్తి చేయాలి



–జిల్లా కలెక్టర్ ప్రియాంక

కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)– జిల్లాలోని 481 గ్రామపంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో నిర్వహించిన ప్రజా పాలన అభహస్తం గ్రామసభల్లో 3,33,225 దరఖాస్తులు రాగా మంగళవారం వరకు 1,90,870 దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మిగిలిన 1,42,355 దరఖాస్తులను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయు విధంగా చర్యలు చేపట్టాలని నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులను, తహసీల్దార్లను, ఎంపిడివోలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కేటిఆర్ని కలిసిన హుస్సేన్



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ భవన్ లో జరిగిన ఖమ్మం లోక్ సభ సన్నాహక సమావేశం సందర్భంగా బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ని కొత్తగూడెం బి.ఆర్.ఎస్.మాజీ మండల పార్టీ అధ్యక్షుడు టీపికేయూఎస్ సింగరేణి కోల్ బెల్ట్ ఇంచార్జి ఎండీ . హుస్సేన్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఈనెల 11వ తేదీ నుండి 13 వరకు వాలీబాల్ టోర్నమెంట్

–కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 11వ తేదీ నుండి 13వరకు ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీ గ్రామంలో అంగరంగ వైభవంగా వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ తెలిపారు. దీనిలో భాగంగా ములకలపల్లి మండల అధికారులు తహసీల్దార్ జి.పుల్లారావు, పోలీస్ ఎస్ ఐ రాజమౌళి ,ఎంపీడీఓ డి శ్రీను, ఫారెస్ట్ రేంజర్ ఎం రవి కిరణ్ లను, మండల ప్రముఖులను మంగళవారం ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం, సురభి రాజేష్ రాజేష్, దుగ్గి సంపత్ కుమార్, కటికనేని ఆదిత్య, మడకం కిరణ్ బాబు, మడకం పందు,సోడే కేశవ్, కొండ్రు వంశీ, సోయం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 12న ఛలో పార్లమెంట్

**- నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం**




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అందరికీ విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని కోరుతూ మరో 15 లౌకిక విద్యార్థి సంఘాలతో కలిసి జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ భాద్యులు తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 12 ఛలో పార్లమెంట్ గోడ పత్రికను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్రాల హక్కులను లాగేసుకుని విద్యపై కేంద్రం పూర్తి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఆశయాలు, ఆదర్శాలు వినడానికి బాగుంటాయనీ, కానీ మన దేశ విద్యా వ్యవస్థలో దీని అమలు అంత తేలిక కాదన్నారు. పరీక్షా విధానం, బోధన పద్ధతులు, సిలబస్ గురించి ఈ పాలసీలో అనేక అంశాలు చెప్పారనీ. అంతర్జాతీయ స్థాయి విద్య, భారతీయ విలువలు అంటూ గొప్పలు చెప్పిన ఈ విద్యా విధానం. పరీక్షలు, సిలబస్, కోర్సు నిబంధనలు సులభతరం చేస్తామని చెబుతోందనీ. అయితే, కోర్సు నిబంధనలు సులభతరం చేసినంతగా, పరీక్షలను సులభతరం చేస్తే, మార్కులు వేసే వారు చేసే దుర్వినియోగాలను అరికట్టడం ఎలానో ఈ పాలసీ చర్చించలేదన్నారు. ఒకప్పుడు కేంద్రానికి సంబంధం లేని, రాష్ట్రాల బాధ్యతగా ఉన్న విద్యను ఇందిరా గాంధీ రాష్ట్రం-కేంద్రం ఉమ్మడి వ్యవహారంగా మార్చారనీ, ఇప్పుడు మోదీ పూర్తిగా కేంద్రం చేతుల్లో ఉంచేలా కొత్త పాలసీ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ విలువలు సోషలిజం, సెక్యులరిజం అనే భావాలకు ఈ పాలసీ తూట్లు పొడుస్తోందన్నారు. కానీ విద్యలో నాణ్యత - ప్రమాణాలు పెంచడం, అంతర్గత పరీక్షల్లో పారదర్శకత పెంచడం, విద్యా వ్యాపారీకరణను తగ్గించడం వంటి అత్యంత ముఖ్యమైన అంశాల గూర్చి ఈ పాలసీ ఎక్కడా చర్చించలేదనీ. అన్నిటికీ మించి డ్రాపౌట్ అయిన వారిని బడిలోకి తేవడం, ఆ విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పేలా, తీర్చిదిద్దేలా చూడడం గూర్చి కనీస చర్చ చేయలేదన్నారు, విద్యలో రాష్ట్రాల హక్కులను లాగేసుకుని కేంద్రం విద్యారంగంపై పూర్తి నియంత్రణ కోసం ప్రయత్నిస్తోందనీ, తమ హిందూత్వ భావాజాల వ్యాప్తికి ప్రయత్నిస్తూనే ప్రభుత్వ విద్యను కార్పోరేట్ శక్తులకు అప్పగించే కుట్ర చేస్తోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అందరికీ ఉచిత విద్య, అందరికీ ఉపాధి కల్పించాలని భారత దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు రామ్ చరణ్, నాయకులు చరణ్, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలకు సిద్ధమవుతున్న సింగరేణి

**- కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచడానికి తెలంగాణ ప్రభుత్వం నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అంగీకరించారని, వెంటనే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడానికి యాజమాన్యం ప్రయత్నాల ప్రారంభించిందని సింగరేణి నూతన సీ అండ్ ఎండి యన్.బలరాం ఏఐటీయూసీ నేతలకు తెలిపారు. ఈ నెల 5వ తేదీన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నూతన సి అండ్ ఎండి ఎండిని కలసి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన ఏఐటియుసి నాయకులతో మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం జీవో నెంబర్ 22 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడానికి ప్రయత్నాలు ప్రారంభించిందని అందకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారనీ,అలాగే కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం, పెయిడ్ హాలిడేస్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారని ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య అన్నారు. మంగళవారం కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్, వాటర్ సప్లై, హాస్పటల్ ఏరియా సివిక్ తదితర పని ప్రదేశాలలో కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణిలో ఏఐటియుసి గుర్తింపు సంఘముగా గెలిచిన నేపథ్యంలో గుర్తింపు సంఘం ద్వారా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని తెలిపారు. అలాగే కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు గారి ద్వారా వేతనాల పెంపుదల ఇతర సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లుగా తెలిపారు.భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్వహించబోయే పోరాటాలలో కాంట్రాక్ట్ కార్మికులందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కే.నరసింహ, వినోద, గణేష్, విక్రమ్, లచ్చు, రమేష్, సంజీవరావు, రమణ, అప్పారావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- కార్మికులకు అండగా సిపిఐ**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - రైల్వే కార్మిక యూనియన్ (ఎసిఆర్ఎంయు) వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలుపరిచిన కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలని రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం జిల్లా కొత్తగూడెం పట్టణం రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన దీక్షకు కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు కార్మికుల దీక్షకు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం వలన రైల్వే కార్మికులు వారికి రావలసిన రాయితీలను కోల్పోతున్నారన్నారు. దేశంలో అతిపెద్ద సంస్థ ఈ సంస్థ నందు లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తున్నారని దేశ ఆర్థిక వ్యవస్థలో రైల్వే ద్వారా ఆదాయం భారీగా సమకూరుతుందన్నారు. కార్మికులకు రావలసిన రాయితీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనంతరం తనకు వచ్చే పింఛన్ పై ఆధారపడి జీవనం సాగిస్తుంటాడన్నారు. ప్రభుత్వం అమలుపరిచిన కొత్త పెన్షన్ విధానం వలన ఎంతగానో నష్టపోతుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్మికులకు సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ కార్మిక సంఘం అన్నివేళలా అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్ పాషా, సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్కే.కాజాబాబా, భద్రాచలం రోడ్ రైల్వే కార్మిక నాయకులు కొలా వెంకటేశ్వర్లు, బస్వారి పుల్లయ్య, ఓంకుమార్, పవన్, రామారావు, రవిరాజ్, నవీన్, రవితేజ, నాగరాజు, వై.గోపాలరావు, లక్ష్మణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.




## నూతన సిఎండి బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాద్యతలు చేపట్టిన బలరాం (ఐఆర్ఎస్) కు కొత్తగూడెం ఎమ్మెల్యే, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కూనంనేని సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెంలో బలరాంకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక ద్రుష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు. కార్మికుల సంక్షేమం, సొంతింటి నిర్మాణం కొరకు ప్రణాళికలు చేయాలని, కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తిలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**- రైల్వే ఉద్యోగుల నిరవధిక రిలే నిరాహార దీక్ష**
**- మద్దతు తెలిపిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - నూతన పెన్షన్ రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని రైల్వే ఉద్యోగులు చేసేటువంటి దీక్షకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలియచేసింది. మంగళవారం జరిగిన దీక్ష కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ నూతన పెన్షన్ ప్రకారం ఉద్యోగి రిటైర్డ్ అయిన సమయంలో పెన్షన్ అతి తక్కువ వస్తుంది కాబట్టి దాని ప్రకారం ఉద్యోగిపై ఆధారపడినటువంటి కుటుంబం రోడ్డుమీద పడాల్సినటువంటి దుస్థితి ఏర్పడుతుందన్నారు. దీని అంతటికి కారణమైనటువంటి కేంద్ర ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ వైపు మరలాలి అనేటువంటి ఆలోచనగా ఇలాంటి అడ్డమైనటువంటి జీవోలు తీసుకువచ్చి ఉద్యోగుల జీవితాలను చిందరవంతర చేస్తున్నారు భవిష్యత్తులో రైల్వే ఉద్యోగులు చేసేటువంటి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట కోఆర్డినేటర్ ఏనుగుల అర్జున్‌రావు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఆంతోటి పాల్, రాజు, కుమార్, అప్పు,జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బూడ దివ్య, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షురాలు సుశీల, తదితరులు పాల్గొన్నారు.

